www.navatelangana.com
నవతెలంగాణ
సమగ్ర తెలుగు దినపత్రిక
ఆదిలాబాద్, నిర్మల్, మంచిర్యాల
కుమురం భీం-ఆసిఫాబాద్
గురువారం 05 జనవరి 2023

అయ్యప్ప స్వాములకు భిక్ష

నవతెలంగాణ-రామకృష్ణాపూర్

పట్టణంలోని స్థానిక రామాలయం ఆలయంలో శబరిమల దర్శనానికి వెళ్తున్న అయ్యప్ప స్వాములకు వారి కుటుంబ సభ్యులకు ముస్లిం మైనార్టీ వెల్ఫేర్ కమిటీ అధ్యక్షుడు అబ్దుల్ అజీజ్ ఆధ్వర్యంలో బుధవారం భిక్ష (అన్నదానం) ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా అబ్దుల్ అజీజ్ మాట్లాడుతూ భారత దేశంలో కుల మత భేదాలు లేకుండా సోదర భావంతో మేలుగుతు జీవనం కొనసాగించాలని పవిత్ర అయ్యప్ప స్వామి శబరిమల దర్శనానికి వెళ్తున్న వారి ప్రయాణం సాఫీగా సాగాలని ఆకాంక్షించారు. అన్నదాన కార్యక్రమానికి సహకరించిన రామాలయం అయ్యప్ప స్వామి కమిటీ సభ్యులకు కృతజ్ఞతలు తెలిపారు. కార్యక్రమంలో వైస్ చైర్మన్ సాగర్‌రెడ్డి, టీఆర్ఎస్ కోఆప్షన్ సభ్యులు సుదర్శన్ గౌడ్, జీఎస్ఆర్ ఫౌండేషన్ అధినేత డాక్టర్ రాజా రమేష్, ముస్లింమైనారిటీ వెల్ఫేర్ కమిటీ సభ్యులు ఖాజాషరీఫ్, మోహిత్, పాషా, తహర్, ఇస్మాయిల్, ఖలీం, గౌస్, మేరాజ్ పాల్గొన్నారు.

కార్యకర్తల సమ్మేళనాన్ని విజయవంతం చేయాలి

నవతెలంగాణ-కాగజ్‌నగర్

ఈ నెల ఏడో తేదీన బీజేపీ జాతీయ అధ్యక్షులు జేపీ నడ్డా పర్చువల్ ద్వారా నిర్వహించే కార్యకర్తల సమ్మేళనాన్ని విజయవంతం చేయాలని బీజేపీ జిల్లా అధ్యక్షులు డాక్టర్ కొత్తపల్లి శ్రీనివాస్ సూచించారు. బుధవారం కాగజ్‌నగర్‌లో అసెంబ్లీ కన్వీనర్ వీరభద్రచారి అధ్యక్షతన నిర్వహించిన సమావేశంలో ఆయన మాట్లాడారు. పార్టీని బూత్ స్థాయిలో బలోపేతం చేయడంలో కార్యకర్తలే కీలకమని, దీనిపై జాతీయ అధ్యక్షులు దిశా నిర్దేశం చేయనున్నట్లు తెలిపారు. బూత్ స్థాయి కార్యకర్తలు హాజరు కావాలని సూచించారు. ఈ కార్యక్రమంలో నియోజకవర్గ నాయకులు డాక్టర్ పాల్వాయి హరీష్‌బాబు, ప్రభారి నాగపురి రాజమౌళి గౌడ్, జిల్లా ప్రధాన కార్యదర్శి దోని శ్రీశైలం, నాయకులు చనకపురి గణపతి, ముత్తు అశోక్, రాజేందర్‌గౌడ్, సింధం శ్రీనివాస్, రాపర్తి ధనుంజయ్ పాల్గొన్నారు.

ఇక దూర దృష్టి..!

- మరోసారి కంటి వెలుగుకు శ్రీకారం
- ఈ నెల 18 నుంచి ప్రారంభించాలని నిర్ణయం
- వైద్యులు, సిబ్బంది నియామకం పూర్తి

అంధత్వం లేని తెలంగాణ కోసం చేపట్టిన కంటి వెలుగు కార్యక్రమాన్ని మరోసారి చేపట్టేందుకు ప్రభుత్వం సిద్ధమవుతోంది. నాలుగేండ్ల క్రితం చేపట్టిన ఈ కార్యక్రమం సత్ఫలితానివ్వడంతో రెండో దఫా చేపట్టాలని భావించింది. ఇందుకు ఈ నెల 18వ తేదీ నుంచి ప్రారంభించేందుకు సిద్ధమవుతోంది. ప్రభుత్వ ఆదేశాల మేరకు ఇప్పటికే ఉమ్మడి జిల్లా వారీగా అధికార యంత్రాంగం కసరత్తు పూర్తిచేసింది.ఈ కార్యక్రమాన్ని విజయవంతం చేసేందుకు ఇటీవల మెడికల్ ఆఫీసర్లు, ఆప్తాల్మిక్ వైద్యులు, సిబ్బంది నియామకాలను కూడా పూర్తిచేశారు. తాజాగా ఈనెలలో ప్రారంభమయ్యే కంటి వెలుగు కార్యక్రమం కోసం గ్రామాలు, వార్డుల వారీగా బృందాల నియామకాన్ని పూర్తిచేశారు. కంటి సమస్య ప్లస్ కలిగిన వారికి అవసరమైన కండ్ల అద్దాలు కూడా జిల్లాకు చేరుకున్నాయి. మైనస్ పాయింట్లు కలిగిన వారికి మాత్రం సంబంధిత కంపెనీ నుంచి చేరుకునేలా ప్రణాళిక రూపొందించారు. మరోపక్క గతంలో స్క్రీనింగ్ చేసి శస్త్రచికిత్సలు అవసరమైన వారిని గుర్తించినప్పటికీ కంటి ఆపరేషన్లు మాత్రం జరగలేదు. వీరి ఆపరేషన్ల విషయమై ప్రభుత్వం ఎలాంటి నిర్ణయం తీసుకుంటుందనేది స్పష్టత లేకుండా పోయింది.

నవతెలంగాణ- ఆదిలాబాద్ ప్రాంతీయ ప్రతినిధి

కంటి సమస్యలతో బాధపడుతున్న వారికి వైద్యపరమైన సహాయం అందించేందుకు ప్రభుత్వం నాలుగేండ్ల క్రితం కంటి వెలుగు కార్యక్రమాన్ని ప్రారంభించింది. ఇందులో భాగంగా పీహెచ్‌సీల్లో గ్రామాల వారీగా కంటి పరీక్షలు నిర్వహించి బాధితులను గుర్తించారు. 2018 ఆగస్టు నుంచి 2019 ఫిబ్రవరి వరకు సుమారు ఆరు నెలల పాటు ఈ కార్యక్రమాన్ని చేపట్టారు. ఆదిలాబాద్ జిల్లాలో సుమారు 7.80లక్షల జనాభా ఉండగా అప్పట్లో 3.49లక్షల మందికి కంటి పరీక్షలు నిర్వహించారు. ఇందులో కండ్ల అద్దాలు అవసరమైన వారు 32వేల మందిగా గుర్తించారు. ఇందులో 27వేల మందికి అందించారు. మరో 36వేల మందికి శస్త్ర చికిత్సలు అవసరమని గుర్తించారు. ఈ దఫా సైతం సుమారు 4.30లక్షల మందికి కంటి పరీక్షలు నిర్వహించాలని లక్ష్యంగా పెట్టుకున్నారు. గతంలో ఆరు నెలలుగా నిర్వహించగా..ఈ సారి ఈ కార్యక్రమాన్ని 90రోజుల పాటు చేపట్టాలని ప్రభుత్వం నిర్ణయించింది. ఇప్పటికే జిల్లాల్లో ఈ కార్యక్రమాన్ని విజయవంతం చేసేందుకు జిల్లా ఉన్నతాధికారులు సంబంధిత శాఖ అధికారులతో సమీక్ష నిర్వహించారు. అవసరమైన ప్రణాళిక రూపొందించాలని సూచించారు.



బృందాల నియామకం పూర్తి..!

జిల్లాలో ఈ నెల 18వ తేదీ నుంచి ప్రారంభం కానున్న కంటి వెలుగు కార్యక్రమానికి సంబంధించి అవసరమైన వైద్య బృందాలను నియమించారు. ఆదిలాబాద్ జిల్లాలో 468 గ్రామ పంచాయతీలు, 49వార్డులకు గాను అవసరమైన 33 వైద్య బృందాలను ఏర్పాటుచేస్తున్నారు. ఇందులో 33 మంది మెడికల్ ఆఫీసర్లు, 33మంది ఆప్తాల్మిక్ అధికారులు, 33మంది డాటా ఎంట్రీ ఆపరేటర్లు, మరో 33మంది సూపరింటెండెంట్లతో పాటు ఏఎన్ఎంలు, ఆశా కార్యకర్తలను నియమించారు. ఈ బృందాలు గ్రామాల వారీగా వెళ్లి 18ఏండ్లు పైబడిన వారికి కంటి పరీక్షలు నిర్వహించనున్నారు. పీహెచ్‌సీల వారీగా నిర్వహించే ఈ కార్యక్రమంలో కంటి సమస్య తీవ్రత ప్లస్ ఉన్న వారికి అక్కడికక్కడే అద్దాలు అందజేయనున్నారు. మైనస్ పాయింట్లు కలిగిన వారికి అవసరమైన అద్దాల కోసం వెంటనే సంబంధిత కంపెనీకి బాధితుల వివరాలు పంపించనున్నారు. అక్కడ్నుంచి రెండు వారాల్లోగా కంటి అద్దాలు పీహెచ్‌సీకి పంపించనున్నారు. అక్కడి నుంచి సబ్ సెంటర్లలోని ఏఎన్ఎంలు, వారి నుంచి ఆశా కార్యకర్తలకు ద్వారా లబ్దిదారులకు అందజేసేలా ప్రణాళిక రూపొందించారు. కంటి శస్త్ర చికిత్సలు అవసరమైన వారికి సంబంధిత ఆస్పత్రులకు రిఫర్ చేయనున్నట్లు అధికారవర్గాలు చెబుతున్నాయి. వంద రోజుల్లో కనీసం రోజుకు 300మందిని పరీక్షించనున్నట్లు తెలిపారు.

11వ వేజ్ బోర్డు సాధించిన ఘనత జాతీయ సంఘాలదే..!



నవతెలంగాణ-రామకృష్ణాపూర్

కోల్ కత్తాలో జరిగిన జేబీసీసీఐ సమావేశంలో 11వ వేజ్ బోర్డులో ఎంజీబీ 19 శాతం జాతీయ సంఘాలు సాధించాయని ఏఐటీయూసీ జిల్లా అధ్యక్షుడు ఎండి అక్బర్‌అలీ తెలిపారు. బుధవారం ఆర్‌కే ఓసి, సిహెచ్ గనుల మీద ఏఐటీయూసీ ఆధ్వర్యంలో కార్మికులతో సమావేశం ఏర్పాటు చేశారు. ఈ సమావేశంలో ఆయన మాట్లాడుతూ 11వ వేజ్ బోర్డు సాధనలో ఏఐటీయూసీ కీలక పాత్ర పోషించిందని కార్మికులకు తెలిపారు. కేంద్ర ప్రభుత్వం అనుసరిస్తున్న కార్మిక వ్యతిరేక విధానాలకు మెరుగైన 11వ వేజ్ బోర్డు సాధించిన జాతీయ సంఘాలకు ముందుగా ధన్యవాదాలు తెలిపారు. దేశ వ్యాప్తంగా కార్మికులు సమ్మెకి సిద్ధం అవుతున్నారని గ్రహించిన కోల్ ఇండియా యాజమాన్యం జాతీయ సంఘాలను మరోసారి చర్చలకు పిలిచిందని, ఇది ముమ్మాటికీ కార్మికుల నైతిక విజయమని అన్నారు. కార్మికులు ఐక్యతతో ఉంటూ, రాబోయే విపత్కర పరిస్థితులలో పోరాటాలకు సిద్ధం కావాలని తెలిపారు. వేజ్ బోర్డు విషయంలో అవగాహన లేని గుర్తింపు లోకల్ సంఘం నాయకులు జాతీయ సంఘాలను విమర్శించడం చాలా సిగ్గు చేటు అని ఎద్దేవాచేశారు. రానున్న సింగరేణి గుర్తింపు సంఘం ఎన్నికల్లో టీబీజీకేఎస్ లోకల్ సంఘాలు గెలిపిస్తే ఎన్నటికీ ఐనా వేజ్ బోర్డు మీటింగ్‌కి వెళ్ళేలేవని మరోసారి కార్మికులకు గుర్తు చేశారు. కార్మికుల పక్షాన నిలబడే జాతీయ సంఘాలకు మద్దతు ఇవ్వాలని కోరారు. యాజమాన్యం అలవెన్స్ లలోగాని, ఎలాంటి విషయాలలో ఇబ్బంది పెడితే కార్మికులు ఎప్పటి లాగానే సమ్మెకు సిద్ధంగా ఉండాలని పిలుపునిచ్చారు. కార్యక్రమంలో రామకృష్ణాపూర్ ఏఐటీయూసీ బ్రాంచి ఉపాధ్యక్షులు ఇప్పకాయల లింగయ్య, ఆర్‌కే ఓసీపీ ఫిట్ సెక్రటరీ ఎ.ఆంజనేయులు, ఆర్‌కే సీహెచ్‌పీ ఫిట్ సెక్రటరీ ఎ.సంజీవ్, అసిస్టెంట్ ఫిట్ సెక్రటరీలు రామక్రిష్ణ, హరిరామ కృష్ణ పాల్గొన్నారు.

వాహనదారులు హెల్మెట్ తప్పక ధరించాలి



నవతెలంగాణ-పెంచికల్‌పేట్

ద్విచక్ర వాహనదారులు తప్పనిసరిగా హెల్మెట్ ధరించాలని పెంచికల్‌పేట్ ఎస్ఐ విజయ్ అన్నారు. బుధవారం మండలంలోని గుంట్లపేట గ్రామం వద్ద రహదారిపై వాహనాలను తనిఖీ చేశారు. ఈ సందర్భంగా వాహనదారుల ధ్రువీకరణ పత్రాలను పరిశీలించారు. వాహనదారులు వాహన పత్రాలను వెంట ఉంచుకోవాలని, అతివేగంతో వెళ్లవద్దని, మద్యం సేవించి వాహనాలు నడుపవద్దని సూచించారు.అలాగే గ్రామంలోని యువకులతో మాట్లాడుతూ చేన్లలో కరెంటు తీగలు అమర్చవద్దని వారికి అవగాహన కల్పించారు.

ఫెర్టిలైజర్ దుకాణాల్లో వ్యవసాయ అధికారుల తనిఖీలు



నవతెలంగాణ-తాండూర్

మండలంలోని ఎరువుల దుకాణాలను, గోదాములను బెల్లంపల్లి ఏడిఏ సురేఖ బుధవారం తనిఖీ చేశారు. తనిఖీల్లో భాగంగా స్టాకు రిజిస్టర్లు, బిల్ బుక్‌లు, ఈ మిషన్‌లు పరిశీలించారు. రైతులకు పట్టాదారు పాస్ పుస్తకంలో ఉన్న భూమికి సరిపడా ఎరువులు మాత్రమే విక్రయించాలని, ఎరువులను ఈ-పాస్ మిషన్ ద్వారా మాత్రమే అమ్మలని తెలిపారు. వ్యాపారులు స్టాక్ రికార్డులను స్టాక్ బోర్డులను మెంటన్ చేయాలని చెప్పారు. రైతులు ఎరువులు కొనుగోలు చేసేటప్పుడు తమ ఆధార్ కార్డు తప్పకుండా తీసుకువెళ్ళాలని సూచించారు. డీలర్లు ఎవరూ కూడా ప్రభుత్వ నిషేధిత విత్తనాలను రైతులకు అమ్మకూడదని, అమ్మితే చట్టరిత్య చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. రైతులు ఎరువులు, విత్తనాలు, పురుగు మందులు లైసెన్స్ కలిగిన దుకాణాలలోనే విత్తనాలు కొనుగోలు చేయాలని సూచించారు. కొనుగోలు సమయంలో వ్యాపారుల వద్ద నుంచి బిల్లు అడిగి తీసుకోవాలని తెలిపారు. వ్యాపారులు కాలం చెల్లిన, నకిలీ విత్తినాలు, పురుగుమందుల విక్రయిస్తే వారి లైసెన్స్‌లు రద్దు చేస్తామని అన్నారు. వ్యాపారులు డీలర్లు వ్యవసాయ శాఖ నియమ నిబంధనలకు లోబడి వ్యాపారాలను నిర్వహించాలని తెలిపారు. ఆమె వెంట ఎంఏఓ కిరణ్మయి ఉన్నారు.

అన్ని దానాల్లోకెల్లా రక్తదానం గొప్పది

నవతెలంగాణ-నస్పూర్

అన్ని దానాల్లోకెల్లా రక్తదానం గొప్పదని శ్రీరాంపూర్ ఏరియా జనరల్ మేనేజర్ బి.సంజీవరెడ్డి అన్నారు. బుధవారం డిస్పెన్సరీలో వృత్తి శిక్షణా కేంద్రంలో శిక్షణ తీసుకుంటున్న ఉద్యోగులు, ఫ్రంట్ లైన్ సూపర్‌వైజర్లు ఏర్పాటు చేసిన రక్తదాన శిబిరానికి ముఖ్యఅతిథిగా పాల్గొని రక్తదానం చేసిన ఉద్యోగులకు ప్రశంసా పత్రాలను అందజేశారు. ఈ సందర్భంగా జనరల్ మేనేజర్ శ్రీ బి సంజీవరెడ్డి మాట్లాడుతూ సింగరేణి సంస్థ యువ కిరణాలతో కళకళలాడు తుందని, రక్తదానం చేసిన ప్రతి ఒక్కరికి హృదయ పూర్వక అభినందనలు తెలిపారు. శ్రీరాంపూర్ ఏరియాలో ఈ సంవత్సరం 13 రక్తదాన శిబిరాలు నిర్వహించడం జరిగిందని, ఈ రక్తదాన శిబిరాల ద్వారా 587 యూనిట్ల రక్తం రెడ్ క్రాస్ సొసైటీ వారికి అందజేయడం జరిగిందని తెలిపారు. కార్యక్రమంలో శ్రీరాంపూర్ ఏరియా గుర్తింపు సంఘం ఉపాధ్యక్షులు కే.సురేందర్ రెడ్డి, శ్రీరాంపూర్ ఎంవీటీసీ ఎస్ఓఎం కల్లూరి వెంకట రామారావు, డీవై సీఎంఓ డాక్టర్ పి.రమేష్ బాబు, సీనియర్ సెక్యూరిటీ ఆఫీసర్ మురళి మోహన్, హెల్త్ ఆఫీసర్ డాక్టర్ లోకనాథ్‌రెడ్డి, ఎంవీటీసీ శిక్షకులు రాజ్ కుమార్, రెడ్ క్రాస్ సొసైటీ మంచిర్యాల జిల్లా వైస్ చైర్మన్ చందూరి మహేందర్, బ్లడ్ బ్యాంకు సిబ్బంది విజయ్ కుమార్, సౌందర్య, మల్లీశ్వరి పాల్గొన్నారు.

తెలంగాణ ఇరిగేషన్ చైర్మన్ నియామకం పట్ల హర్షం

నవతెలంగాణ-జన్నారం

తెలంగాణ రాష్ట్ర ఇరిగేషన్ డెవలప్మెంట్ కార్పొరేషన్ చైర్మన్‌గా నిర్మల్ జిల్లాకు చెందిన కేంద్ర మాజీ మంత్రి సముద్రాల వేణుగోపాల చారిని పలువురు మండల ప్రముఖులు హర్షం వ్యక్తం చేస్తున్నారు. ఈ నెల 5న హైదరాబాదులో బాధ్యతలు స్వీకరిస్తున్న సందర్భంగా మండలం నుంచి తరలి వెళ్తున్నట్టు తెలిపారు. రైతు సంఘం మండల అధ్యక్షుడు అల్లం లచ్చన్న, రేండ్లగూడ సర్పంచ్ నెమలికొండ ఆశరాజ్, మాజీ ఎంపీపీ శెట్టిపల్లి రాజేశ్వరి సత్యం, పద్మశాలి సంఘం మండల అధ్యక్షుడు శెట్టిపల్లి గంగయ్య, సహకార సంఘం మాజీ అధ్యక్షుడు బాల్త రాజమౌళి, బీఆర్ఎస్ జిల్లా ఉపాధ్యక్షుడు కమ్మల విజయ ధర్మ వెల్తున్నట్టు పేర్కొన్నారు.

సుస్థిర అభివృద్ధికి ప్రణాళికలు రూపొందించండి

నవతెలంగాణ-తాండూర్

గ్రామపంచాయతీల సుస్థిర అభివృద్ధికి గాను ప్రణాళికలు చేపట్టాలని ఎంపీడీఓ ప్రవీణ్ కుమార్ అన్నారు. బుధవారం మండల పరిషత్ సమావేశ మందిరంలో 2023-24 సంవత్సరంనకు గాను గ్రామ పంచాయతీ అభివృద్ధి ప్రణాళిక జీపీడీపీ సిద్ధం చేయుటకు అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గ్రామపంచాయతీలు అభివృద్ధికి అధికారులందరూ సమన్వయంతో పనిచేయాలని సూచించారు. అందుకు గ్రామపంచాయతీ పరిధిలోని అన్ని శాఖల కమిటీలను సమావేశపరిచి లక్ష్యాలను ఎంచుకోవాలని సూచించారు. దీర్ఘకాలిక ప్రణాళికలు భాగంగా మండలంలోని అన్ని గ్రామ పంచాయతీలు 2030 సంవత్సరం వరకు 9 అంశాలలోని 17 సుస్థిర అభివృద్ధి లక్ష్యాలను సాధించుటకు అనుగుణంగా గ్రామపంచాయతీ అభివృద్ధి ప్రణాళికను రూపొందించాలని ఆదేశించారు. దీర్ఘకాలిక అభివృద్ధి లక్ష్యాలలో భాగంగా పంచాయితీ ప్రణాళిక తయారిలో గ్రామ పంచాయతీ పరిధిలోని 29 శాఖలను సమన్వయం చేసుకోవాలని సూచించారు. అధికారులు సమన్వయంతో ముందుకు సాగుతూ పంచాయితీల అభివృద్ధి ప్రణాళికలను పగడ్బందీగా నిర్వహించాలని ఆదేశించారు. ఇట్టి అవగాహన కార్యక్రమానికి అభివృద్ధికి సంబంధించిన అన్ని శాఖల అధికారులు హాజరు రావాలని ఆదేశాలు ఉన్నప్పటికీ ఇంజనీరింగ్, అగ్రికల్చర్, ఎక్సైజ్, ఇరిగేషన్, వెటర్నరీ, వైద్యం విద్య ముఖ్య శాఖల అధికారులు గైరాజరయ్యారు. కార్యక్రమంలో మండల పంచాయతీ అధికారి సత్యనారాయణ, మండల వ్యవసాయ అధికారి కిరణ్మయి, ఏపీఓ నందకుమార్, ఏపీఎం వుమానాయక్, ఆర్‌డబ్ల్యూఎస్ ఏఈ నరేష్, ఐసీడీఎస్ సూపవైజర్ పాల్గొన్నారు.

రోడ్ల దుస్థితిపై అధికారులు స్పందించాలి

నవతెలంగాణ-మంచిర్యాల

జిల్లా కేంద్రంలోని ఫ్లైఓవర్ బ్రిడ్జి, బైపాస్, ఇస్లాంపూర్ రోడ్లు గుంతలుగా మారి ప్రమాదాలు జరుగుతున్న అధికారులు, ప్రజాప్రతినిధులు పట్టించుకోవడంలేదని పేర్కొంటూ అధికారుల వైఖరికి నిరసనగా ఈనెల 7 నుంచి నిరసన కార్యక్రమాలు నిర్వహించనున్నట్లు సీపీఐ(ఎం) జిల్లా కార్యదర్శి సంకె రవి అన్నారు. బుధవారం పార్టీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ బైపాస్ రోడ్డు సంవత్సరాల తరబడి నిర్మాణంలోనే సాగుతుందని, కాంట్రాక్టర్ నిర్లక్ష్యంతో పాటు అధికారుల అలసత్వం వల్ల పనులు నత్తనడకన సాగుతున్నాయని తెలిపారు. గుంతలుగా మారిన రోడ్లపై వాహన చోదకులు ప్రమాదకరంగా రాకపోకలు సాగిస్తున్నారని తెలిపారు. ఫ్లైఓవర్ బ్రిడ్జి పై గుంతల వల్ల రోడ్డు ప్రమాదాలు జరిగి ప్రాణాలు కోల్పోతున్న అధికార యంత్రాంగం ఎందుకు స్పందించడం లేదని ప్రశ్నించారు. రోడ్ల బాగు చేయాలని తాము చేయనున్న నిరసన కార్యక్రమాల్లో ప్రజలు పెద్ద ఎత్తున పాల్గొనాలని కోరారు. రోడ్లకు మరమ్మత్తులు చేపట్టడంతో పాటు కొత్త రోడ్లు వేయాలని డిమాండ్ చేశారు. సమావేశంలో నాయకులు దాసరి రాజేశ్వరి, గోమాస ప్రకాష్, దుంపల రంజిత్ కుమార్, కే.ప్రేమ్ కుమార్ పాల్గొన్నారు.

విద్యాభివృద్ధికి తనవంతు సహకారం

నవతెలంగాణ-కాగజ్‌నగర్

నియోజకవర్గంలో విద్యాభివృద్ధికి తన వంతు సహాయ సహకారాలు అందిస్తానని సిర్పూరు ఎమ్మెల్యే కోనేరు కోనేరు కోనప్ప అన్నారు. బుధవారం కాగజ్‌నగర్ పట్టణంలోని గిరిజన ఆశ్రమోన్నత పాఠశాలలో నిర్వహించిన డివిజన్ స్థాయి సైన్స్‌ఫేర్‌ను అదనపు కలెక్టర్ చాహత్ బాజ్‌పేయితో కలిసి ఆయన ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ ప్రస్తుత పాఠశాల భవనంలో అదనపు గదుల నిర్మాణానికి కృషి చేస్తున్నట్లు తెలిపారు. ఈ విషయంలో ఇప్పటికే అధికారులతో సంప్రదింపులు జరిపినట్లు తెలిపారు. విద్యార్థులు ఇంటి ధ్యాస మరిచి మంచిగా చదువుకోవాలని సూచించారు. అనంతరం విద్యార్థుల ప్రదర్శనలను తిలకించారు. హెల్త్, న్యూట్రిషియన్, రిసోర్స్ మేనేజ్‌మెంట్, అగ్రికల్చర్, ఫుడ్ సేఫ్టీ, గణితం తదితర అంశాలపై విద్యార్థులు తయారు చేసిన ప్రాజెక్టులు పలువురిని అలరించాయి. ఈ సైన్స్‌ఫేర్‌లో బహుమతులు సాధించిన ఎ అంజన్న, కె పున్నంచంద్, కె అనూష, జి శివమణి, మయూరి, భాస్కర్, దీపక్, శ్రీధర్, తిరుపతి, విజయ్‌కుమార్, సాగర్, శివలకు బహుమతులు అందించారు. ఈ కార్యక్రమంలో గిరిజన సంక్షేమ శాఖ డిడి మణెమ్మ, డీసీడీఓ శకుంతల, జిల్లా సైన్స్ అధికారి కటకం మధూకర్, ఎంఈఓ భిక్షపతి, మున్సిపల్ వైస్ చైర్మన్ రాచకొండ గిరీష్‌కుమార్, ఏటీడీఓ ఖమర్‌హుస్సేన్, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

పంచాయతీల అభివృద్ధికి సహకరించాలి

నవతెలంగాణ-జన్నారం

మండలంలోని 29 గ్రామ పంచాయతీల అభివృద్ధికి సహకరించాలని సర్పంచ్‌ల సంఘం మండల అధ్యక్షుడు జాడి గంగాధర్ కోరారు. బుధవారం మంచిర్యాలలో జిల్లా పంచాయతీ అధికారిగా ఇటీవల బాధ్యతులు స్వీకరించి ఫణిందర్‌ను మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ సర్పంచులు గ్రామాల్లో చేసిన అభివృద్ధి పనులకు బిల్లులు రాక ఇబ్బందులు పడుతున్నారని వెంటనే బిల్లులు ఇప్పించడానికి సహకరించాలని కోరారు.

BEFORE THE HON'BLE DEPUTY REGISTRAR OF CHITS / ARBITRATOR, AT ADILABAD
ARB. No. 197 Of 2022
Between:-
M/s. Kapil Chits [Kakatiya] (Pvt) Ltd., Br. Nirmal. .... Disputant
And
SHANKAR KUMMARI, & Others .... Opponents
To,
OP-3 Mr. NARAYANA KUMMARI, S/o. BOJANNA, aged about 48 years, Occ: Conductor, T.S.R.T.C,Nirmal Depot, R/o. H.No 1-4-283, Ramnagar, Nirmal, TELANGANA.
OP-4 Mr. POSHETTI KUMMARI, S/o. POSHETTI, aged about 44 years, Occ: Conductor T.S.R.T.C-Nirmal Depot, R/o. H.No.2-7-141, Bestaawarper, Nirmal, TELANGANA.
NOTICE
WHEREAS the disputant Chit Fund Company, has instituted the above said dispute for recovery of money and the same is posted for your appearance in the said Court on the 21-01-2023 by 10:30 a.m. If you failed to attend the said Court on the said date, the matter will be heard and decided as Exparte.
// BY ORDER OF THIS COURT //
Foreman for the Disputant, Nirmal

BEFORE THE HON'BLE DEPUTY REGISTRAR OF CHITS / ARBITRATOR, AT ADILABAD
ARB. No. 149 Of 2022
Between:-
M/s. Kapil Chits [Kakatiya] (Pvt) Ltd., Br. Adilabad. .....Disputant
And
KIRAN KUMAR KOMREWAR & Others ....Opponents
To,
OP-1 Mr. KIRAN KUMAR KOMREWAR, S/o. BASHETTY, aged about: 40years, Occ: Ayurvedic Doctor, R/o. H.No.405, Vasavi Colony, Saroornagar, Dist: Rangareddy, TELANGANA.
OP-4 Mr. VENKANNA CHAMALA, S/o. SATYANARAYANA, aged about 38 years, Occ: Business, R/o.H.No.27-56/B, Nethaji Nagar, Kothapet, Saroornagar, Dist: Rangareddy, TELANGANA.
OP-5 Mr. MAHESH RANGINENI, S/o. WAMAN RAO, aged about 41 years, Occ: Driver - Dist. Jail Adilabad, R/o. H.No.7-7-44/70/B, Vidyanagar, Adilabad, Dist: Adilabad, TELANGANA.
OP-7 Mr. SUMAN THOTA, S/o. PAPAIAH, aged about 45 years, Occ: Business, R/o. H.No.9, Plot No.160, Lalitha Nagar , Nagole, Hayathnagr Bandlaguda, Dist: Rangareddy, TELANGANA.
NOTICE
WHEREAS the disputant Chit Fund Company, has instituted the above said dispute for recovery of money and the same is posted for your appearance in the said Court on the 21-01-2023 by 10:30 a.m. If you failed to attend the said Court on the said date, the matter will be heard and decided as Exparte.
// BY ORDER OF THIS COURT //
Foreman for the Disputant, Adilabad.

BEFORE THE HON'BLE DEPUTY REGISTRAR OF CHITS / ARBITRATOR, AT ADILABAD
ARB. No. 188 Of 2022
Between:-
M/s. Kapil Chits [Kakatiya] (Pvt) Ltd., Br. Adilabad-I. .... Disputant
And
KRISHNA PADIGALA, & Others .... Opponents
To,
OP-1 Mr. KRISHNA PADIGALA, S/o. LINGANNA, aged about: 27years, Occ: Data Entry Operator- S C Corporation Adilabad, R/o. H.No.49-394, Rickshaw colony, Adilabad, Dist: Adilabad,TELANGANA
OP-2 Mr. SHANKER USHKAMALLA, S/o. DUKANNA, aged about 56 years, Occ: Jr. Asst.- Dist.S C S C D S Adilabad, R/o.H.No:9-97, Teachers Colony, Adilabad, Dist: Adilabad,TELANGANA.
NOTICE
WHEREAS the disputant Chit Fund Company, has instituted the above said dispute for recovery of money and the same is posted for your appearance in the said Court on the 21-01-2023 by 10:30 a.m. If you failed to attend the said Court on the said date, the matter will be heard and decided as Exparte.
// BY ORDER OF THIS COURT //
Foreman for the Disputant, Adilabad-I.

BEFORE THE HON'BLE DEPUTY REGISTRAR OF CHITS / ARBITRATOR, AT ADILABAD
ARB. No. 154 Of 2022
Between:-
M/s. Kapil Chits [Kakatiya] (Pvt) Ltd., Br. Adilabad. .... Disputant
And
NARESH RATHOD & Others .... Opponents
To,
OP-3 Mr/Mrs. RAMESH KENDRE, S/o. GYANOBA K, aged about 49 years, Occ: A.R Head Constable-1182, R/o. H.No:4-9-207, SANJAY NAGAR, ADILABAD, ADILABAD, TELANGANA.
OP-5 PANCHAPULA MADAVI, d/o. SAKARAM PENDUR W/o. Bheem Rao, aged about 46 years, Occ: Lab asst T.T.W.R.J.c. Utnoor, Laltekdi , R/o.H.No:14-1-49/2, OLD UTNOOR, Utnoor, ADILABAD, TELANGANA.
NOTICE
WHEREAS the disputant Chit Fund Company, has instituted the above said dispute for recovery of money and the same is posted for your appearance in the said Court on the 21-01-2023 by 10:30 a.m. If you failed to attend the said Court on the said date, the matter will be heard and decided as Exparte.
// BY ORDER OF THIS COURT //
Foreman for the Disputant, Adilabad.

BEFORE THE HON'BLE DEPUTY REGISTRAR OF CHITS / ARBITRATOR, AT ADILABAD
ARB. No. 150 Of 2022
Between:-
M/s. Kapil Chits [Kakatiya] (Pvt) Ltd., Br. Adilabad. .... Disputant
And
VILAS KUMAR CHALURKAR & Others ....Opponents
To,
OP-4 Mis. SWAROOPA BODAGAM, D/o. KISHAN, aged about 37 years, Occ: PGT- Telangana Model School, Bangariguda, Post & Mdl: Adilabad, R/o. H,NO:1-2-15/8/850, Shanthi Nagar, Adilabad, TELANGANA.
OP-5 Mr. JAYA KUMARI GARIKIMUKKU, W/o. GOWRISANKAR, aged about 40 years, Occ: PGT Telangana Model School, Bangariguda, Post & Mdl: Adilabad, R/o. H,NO:7-2-14/2, Vidya Nagar, Adilabad, TELANGANA.
OP-6 Mr. RAVI SANTI, S/o. RAJANNA, aged about 52 years, Occ: Office Superintendent, BSNL Office-Adilabad, R/o. H,NO:4-9-490/1/1, Rikshaw Colony, Adilabad, TELANGANA.
NOTICE
WHEREAS the disputant Chit Fund Company, has instituted the above said dispute for recovery of money and the same is posted for your appearance in the said Court on the 21-01-2023 by 10:30 a.m. If you failed to attend the said Court on the said date, the matter will be heard and decided as Exparte.
// BY ORDER OF THIS COURT //
Foreman for the Disputant, Adilabad.

BEFORE THE HON'BLE DEPUTY REGISTRAR OF CHITS / ARBITRATOR, AT ADILABAD
ARB. No. 155 Of 2022
Between:-
M/s. Kapil Chits [Kakatiya] (Pvt) Ltd., Br. Adilabad .... Disputant
And
RAJESHWAR KANDRE & Others .... Opponents
To,
OP-4 Mr/Mrs. KISTAIAH KATIPELLY, S/o. RAMULU, aged about 54 years, Occ: MPW TTWURJC(B) Ichoda Dist: Adilabad., R/o. H.NO.11-59, Dasnapur, Vill. Mavala, Dist. Adilabad, TELANGANA.
NOTICE
WHEREAS the disputant Chit Fund Company, has instituted the above said dispute for recovery of money and the same is posted for your appearance in the said Court on the 21-01-2023 by 10:30 a.m. If you failed to attend the said Court on the said date, the matter will be heard and decided as Exparte.
// BY ORDER OF THIS COURT //
Foreman for the Disputant, Adilabad

BEFORE THE HON'BLE DEPUTY REGISTRAR OF CHITS / ARBITRATOR, AT ADILABAD
ARB. No. 151 Of 2022
Between:-
M/s. Kapil Chits [Kakatiya] (Pvt) Ltd., Br. Adilabad. ....Disputant
And
SUJATHA TELLANG & Others .... Opponents
To,
OP-2 Mr/Mrs. JAYA KUMARI GARIKIMUKKU, D/o. PRAKASHAM, aged about 40 years, Occ: PGT Telangana Model School, Bangariguda, Mdl & Dist: Adilabad, R/o. HNO.7-21-14/2, Vidyanagar, Adilabad, TELANGANA.
OP-4 Mr/Mrs. SWAROOPA BODAGAM, D/o. KISHAN, aged about 37 years, Occ: PGT- Telangana Model School, Bangariguda, Mdl & Dist:Adilabad, R/o. HNO.1-2-65/8/85/4, Shanthi Nagar, Adilabad, TELANGANA
NOTICE
WHEREAS the disputant Chit Fund Company, has instituted the above said dispute for recovery of money and the same is posted for your appearance in the said Court on the 21-01-2023 by 10:30 a.m. If you failed to attend the said Court on the said date, the matter will be heard and decided as Exparte.
// BY ORDER OF THIS COURT //
Foreman for the Disputant, Adilabad.

BEFORE THE HON'BLE DEPUTY REGISTRAR OF CHITS / ARBITRATOR, AT ADILABAD
ARB. No. 156 Of 2022
Between:-
M/s. Kapil Chits [Kakatiya] (Pvt) Ltd., Br. Adilabad. .... Disputant
And
NARESH RATHOD & Others .... Opponents
To,
OP-4 Mr/Mrs. KISTAIAH KATIPELLY, S/o. RAMULU, aged about 53 years, Occ: Cook - T T W R J C (B) Adilabad, R/o. H.No:11-59,Dasnapur, Adilabad, Dist: Adilabad, TELANGANA.
NOTICE
WHEREAS the disputant Chit Fund Company, has instituted the above said dispute for recovery of money and the same is posted for your appearance in the said Court on the 21-01-2023 by 10:30 a.m. If you failed to attend the said Court on the said date, the matter will be heard and decided as Exparte.
// BY ORDER OF THIS COURT //
Foreman for the Disputant, Adilabad.

BEFORE THE HON'BLE DEPUTY REGISTRAR OF CHITS / ARBITRATOR, AT ADILABAD
ARB. No. 152 Of 2022
Between:-
M/s. Kapil Chits [Kakatiya] (Pvt) Ltd., Br. Adilabad. .... Disputant
And
KALPANA AGGIMALLA & Others ....Opponents
To,
OP-1 Mr/Mrs. KALPANA AGGIMALLA, D/o. Buchanna, aged about: 30years, Occ: Junior Asst. Dist. Panchayat Office Adilabad, R/o. H.NO-3-2-137, SANJAY NAGAR, ADILABAD, TELANGANA.
NOTICE
WHEREAS the disputant Chit Fund Company, has instituted the above said dispute for recovery of money and the same is posted for your appearance in the said Court on the 21-01-2023 by 10:30 a.m. If you failed to attend the said Court on the said date, the matter will be heard and decided as Exparte.
// BY ORDER OF THIS COURT //
Foreman for the Disputant, Adilabad.

BEFORE THE HON'BLE DEPUTY REGISTRAR OF CHITS / ARBITRATOR, AT ADILABAD
ARB. No. 157 Of 2022
Between:-
M/s. Kapil Chits [Kakatiya] (Pvt) Ltd., Br. Adilabad. .... Disputant
And
ROHIDAS RATHOD & Others .... Opponents
To,
OP-2 Mr/Mrs. RAMESH PAWAR, S/o. NANDU P, aged about 36 years, Occ: Police Constable P.C. No. 3298 PS-Jainoor, R/o. H.No4-1/18, Near Durga Temple, Sevadas Nagar, Mdl : Utnoor, Dist : Adilabad, TELANGANA.
OP-3 Mr/Mrs. KAILASH RATHOD, S/o. MEGHAJEE R, aged about 42 years, Occ: L.F.L - Head Master, M.P.P.S Jainoor, R/o. H.No 2-25, Lakkaram, Mdl : Utnoor, Dist : Adilabad, TELANGANA.
OP-4 Mr/Mrs. PRAKASH JADHAV, S/o. SHETJI J, aged about 38 years, Occ: T.P. Gr-2 Govt. A.H.S Yenda Mdl. Utnoor, R/o. H.No 1-30, Shamnaik Thanda, Mdl. Utnoor, Dist : Adilabad, TELANGANA.
NOTICE
WHEREAS the disputant Chit Fund Company, has instituted the above said dispute for recovery of money and the same is posted for your appearance in the said Court on the 21-01-2023 by 10:30 a.m. If you failed to attend the said Court on the said date, the matter will be heard and decided as Exparte.
// BY ORDER OF THIS COURT //
Foreman for the Disputant, Adilabad.

అనుదినం జనస్వరం
నవతెలంగాణ
సమగ్ర తెలుగు దినపత్రిక
www.navatelangana.com

చేపలు పట్టె సమయంలో కనీస జాగ్రత్తలు తీసుకోవాలి

నవతెలంగాణ-ఉట్నూర్

చేపలు పట్టె సమయంలో గిరిజన మత్స్యకారులు కనీస జాగ్రత్తలు తీసుకోవాలని మత్స్య సంక్షేమ శాఖ తనిఖీ అధికారులు సురేష్, వినోద్ సూచించారు. బుధవారం ఐటీడీఏ పీఓ ఆదేశాల మేరకు ఉమ్మడి ఆదిలాబాద్ జిల్లాలోని ఏజెన్సీ ప్రాంతంలోని గిరిజన మత్స్యకారులకు వృత్తి శిక్షణ కార్యక్రమాన్ని బుధవారం మండలంలోని నర్సాపూర్ (బి)సమీపంలో ఉన్న గండిగూడ చెరువు వద్ద నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ గిరిజన ప్రాంతాల్లో గిరిజన మత్స్యకారులను ప్రోత్సాహించేందుకు ఐటీడీఏ తగు చర్యలు తీసుకుంటుందన్నారు. గిరిజన మత్స్యకారులు, సహకార సంఘాలు ఏర్పాటు చేసి ఉపాధి కల్పించేందుకు ఏర్పాట్లు చేస్తున్నామని ఇందులో భాగంగా ముందస్తు నైపుణ్య శిక్షణలను ఏర్పాటు చేశామన్నారు. చేపల పెంపకం, జాగ్రత్తలు, చేపలను పట్టె సమయంలో తీసుకోవాల్సిన జాగ్రత్తల గురించి వివరించారు.

టీఎస్‌యూటీఎఫ్ నూతన క్యాలెండర్ ఆవిష్కరణ

నవతెలంగాణ-బేల



టీఎస్‌యూటీఎఫ్ నూతన సంవత్సరం-2023 క్యాలెండర్‌ను ఉదయం బుధవారం ఎంఈఓ శ్రీనివాస్, టీఎస్‌యూటీఎఫ్ జిల్లా కార్యదర్శి ఈరగోళ్ల శివన్నతో కలిసి ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో మండల అధ్యక్షుడు జయకర్, సోషల్ మీడియా కన్వీనర్ సుగుణకర్, కార్యదర్శి నరేష్, కోశాధికారి పొచ్చిరాం, కన్వీనర్ విఠోబ, నాయకులు దేవిదాస్ పాల్గొన్నారు.

విద్యార్థుల సృజనాత్మకతను వెలికి తీసేందుకే విజ్ఞాన మేళా

- ఐటీడీఏ పీఓ వరుణ్ రెడ్డి



నవతెలంగాణ-ఉట్నూర్

గిరిజన విద్యార్థుల సృజనాత్మకతను వెలికి తీసేందుకే విజ్ఞాన మేళాను నిర్వహించడం జరిగిందని ఐటీడీఏ పీఓ వరుణ్ రెడ్డి అన్నారు. బుధవారం ఐటీడీఏ ఆధ్వర్యంలోని గిరిజన ఆశ్రమ పాఠశాలలు, గురుకుల జూనియర్, డిగ్రీ విద్యార్థులకు ఉట్నూర్ డివిజన్ స్థాయిలో స్థానిక కేబీ కాంప్లెక్స్ పీఎంఆర్సీ భవనంలో విజ్ఞాన మేళా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో పీఓ పాల్గొని పలువురు విద్యార్థులు తయారు చేసిన ప్రయోగాలను పరిశీలించి, వివరాలు అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా పీఓ మాట్లాడుతూ గిరిజన మేధా సంపత్తిని పెంపొందించేందుకు ఇలాంటి విజ్ఞాన మేళాలు ఎంతగానో ఉపయోగపడుతుందని అన్నారు. విద్యార్థులను కింది స్థాయి నుంచే ఏయే రంగాలలో రాణిస్తున్నారో ఉపాధ్యాయులు నిత్యం గమనించి ఆ రంగాల్లో రాణించేందుకు కృషి చేయాలని పలువురు ఉపాధ్యాయులకు సూచించారు. ఇందులో ప్రతిభ కనబర్చిన విద్యార్థులకు త్వరలోనే జిల్లా స్థాయిలో విజ్ఞాన మేళా నిర్వహిస్తామని అన్నారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ పంద్రా జైవంత్ రావ్, ఏటీడీఓ క్రాంతి, ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

రైతులకు అండగా బీఆర్ఎస్

నవతెలంగాణ-కుభీర్

రైతులకు అండగా బీఆర్ఎస్ ఉంటుందని కోఆప్షన్ సభ్యుడు దత్తుహరి పటేల్ అన్నారు. బుధవారం ప్రభుత్వం రైతులను ఆదుకునేందుకు రైతు బీమా ప్రవేశపెట్టిందని అన్నారు. మండలంలోని గోడపూర్ గ్రామానికి చెందిన గంగాధర్ రైతు ఇటీవల అనారోగ్యంతో మరణించడంతో వారి కుటుంబ సభ్యుల నుంచి రైతు బీమా పత్రాలను సేకరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ బీఆర్ఎస్ ప్రభుత్వం రైతులకు అండగా ఉండేందుకు రైతు ఏదైనా కారణం వల్ల మరణించినట్లతే వారికి కుటుంబ సభ్యులకు రూ.5లక్షలు రైతు బీమా కింద మంజూరు చేసి వారికి అండగా నిలుస్తుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో స్థానిక సర్పంచ్ ఆనంద్‌రావు పటేల్, వ్యవసాయ విస్తరణ అధికారి నారాయణ, ఉప సర్పంచ్ వెంకట్‌రావు పటేల్, బీఆర్ఎస్ నాయకులు సాహెబ్‌రావు పటేల్, బాపురావు పటేల్, గంగాధర్ గ్రామస్తులు పాల్గొన్నారు.

జీవ నియంత్రణ మందులపై అవగాహన

నవతెలంగాణ-పెంబి

రసాయన మందుల వినియోగం వల్ల పంటల పెట్టుబడి పెరగడమే కాకుండా ఆయా పంట ఉత్పత్తులను వినియోగించే మానవ జాతిపై కూడా అవి చెడు ప్రభావం చూపిస్తాయని ఇటిక్యాల ఏఈఓ రాజ్ కుమార్ తెలిపారు. జీవ నియంత్రణ క్రిమి సంహారక మందులపై రైతులకు అవగాహన కల్పించడం కొరకు నిర్వహిస్తున్న క్షేత్ర ప్రదర్శనలో భాగంగా బుధవారం కిష్టు నాయక్ తండాకు చెందిన గుగ్లావత్ చంద్రబాన్ వరి పొలంలో సూడో మోనాస్ అనే జీవ క్రిమి నియంత్రణ కారకంను, పియస్‌బి అనే జీవ ఎరువులను వరి పొలంలో వేసుకునే విధానంపై అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో రిలయన్స్ ఫౌండేషన్ మండల కోఆర్డినేటర్ మహేందర్, రైతులు ప్రకాష్, చంద్రబాన్, విజేష్ పాల్గొన్నారు.

నేతకాని మహా ఆత్మీయ సమ్మేళనాన్ని విజయవంతం చేయాలి



నవతెలంగాణ-ఉట్నూర్

ఈ నెల 22న గోదావరిఖనిలో నిర్వహించనున్న నేతకాని మహా ఆత్మీయ సమ్మేళనానికి అధిక సంఖ్యలో నేతకాని కులస్తులు పాల్గొని విజయవంతం చేయాలని తెలంగాణ నేతకాని మహార్ సమన్వయ కమిటీ రాష్ట్ర నాయకుడు కొత్తపల్లి గంగేష్ అన్నారు. బుధవారం స్థానిక ప్రెస్ భవన్‌లో నేతకాని మహా ఆత్మీయ సమ్మేళనానికి సంబంధించిన పోస్టర్లను విడుదల చేసి మాట్లాడారు. రాష్ట్రంలో నేతకాని కులస్తులు అభివృద్ధికి, సంక్షేమానికి దూరంగా ఉంటున్నారని అన్నారు. ముఖ్యంగా ఏజెన్సీ ప్రాంతంలోని నేతకాని కులస్తులకు ఎలాంటి హక్కులు, ప్రభుత్వ రాజకీయ, ఉద్యోగ, ఉపాధి రంగాల్లో వెనుకబడి ఉండి దుర్భర జీవితాలను గడుపుతున్నప్పటికి ప్రభుత్వాలు పట్టించుకోవడం లేదని అన్నారు. నేతకానిల సమస్యల సాధనకు దశల వారిగా ఉద్యమించాల్సిన అవసరం ఎంతైనా ఉందన్నారు. నేతకాని కులస్తులకు సంఘటితం చేసేందుకు గోదావరిఖనిలో నిర్వహించనున్న సమ్మేళనానికి అధిక సంఖ్యలో కులస్తులు పాల్గొని జయప్రదం చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఈ సంఘం జిల్లా నాయకులు కొత్తపల్లి మహేందర్, భాగిర్థ, దుర్గం ప్రభుదాస్, రవీందర్ ఉన్నారు.

సీసీఐ పత్తిని రూ.10వేలతో కొనుగోలు చేయాలి

- అంతర్జాతీయ ఎగుమతులకు అవకాశాలున్నాయి
- సీపీఐ(ఎం) రాష్ట్ర కమిటీ సభ్యుడు బండారు రవికుమార్



నవతెలంగాణ- ఆదిలాబాద్ అర్బన్

వాణిజ్య కొనుగోళ్లకు దిగిన సీసీఐ(కాటన్ కార్పొరేషన్ ఆఫ్ ఇండియా) పత్తి ధరను రూ.10వేలకు పెంచాలని సీపీఐ(ఎం) రాష్ట్ర కమిటీ సభ్యుడు బండారు రవికుమార్ డిమాండ్ చేశారు. బుధవారం ఆదిలాబాద్‌లోని సీపీఐ(ఎం) కార్యాలయంలో పార్టీ నాయకులతో కలిసి విలేకరులతో మాట్లాడారు. జిల్లాలో పత్తి క్వింటాల్‌కు ప్రయివేటులో రూ.8150 ఉండగా సీసీఐ రూ.8వేలకు నిర్ణయించిందని తెలిపారు. ధర లేకపోవడంతో రైతులు ఇండ్లలోనే పత్తిని నిల్వ చేసుకుంటున్నారని పేర్కొన్నారు. ఫలితంగా మూడు అగ్నిప్రమాదాలు సంభవించాయని ఇటీవల కౌటాల మండలం కన్నెపల్లిలో ఓ బాలుడు మృతి చెందారని గుర్తుచేశారు. పత్తిని నెలల తరబడి ఇండ్లలో నిల్వ చేసుకోవడం జిల్లాలో ఇదే మొదటి సారి అని తెలిపారు. ఇదే సమయానికి ఆదిలాబాద్ మార్కెట్‌కు 5లక్షల క్వింటాల్‌ల పత్తి రాగా.. ఈ ఏడాది మాత్రం కేవలం 2లక్షల క్వింటాల్‌లు మాత్రమే వచ్చిందని పేర్కొన్నారు. మరోపక్క కేంద్రం మద్దతు ధర రూ.6380 నిర్ణయించడం శాస్త్రీయమా అని ప్రశ్నించారు. స్థానిక బీజేపీ నాయకులు సమాధానం చెప్పాలని స్పష్టం చేశారు. మరోపక్క పత్తిని అంతర్జాతీయంగా ఎగుమతి చేసేందుకు అనేక అవకాశాలు ఉన్నాయని తెలిపారు. కేంద్రంలో అధికారంలో ఉన్న మోదీ ప్రభుత్వానికి రైతులపై ఎలాంటి ప్రేమ లేదని పేర్కొన్నారు. అంతర్జాతీయంగా ముడి చమురు ధరలు తగ్గినా ఇక్కడ మాత్రం పెట్రోల్, డీజిల్ వంటి ధరలు తగ్గడం లేదన్నారు. కేంద్రం మేల్కొని ఇప్పటికైనా రైతులకు మేలు చేసేలా మంచి ధర చెల్లించేలా చర్యలు చేపట్టాలని స్పష్టం చేశారు. సీసీఐ క్వింటాల్‌కు రూ.10వేల ధర చెల్లించాలని డిమాండ్ చేశారు. పత్తి ధర చెల్లించాలని డిమాండ్ చేస్తూ ఈ నెల 9వ తేదీన కలెక్టరేట్ ఎదుట పార్టీ ఆధ్వర్యంలో ధర్నా నిర్వహిస్తున్నామని రైతులు అధిక సంఖ్యలో పాల్గొని జయప్రదం చేయాలని పిలుపునిచ్చారు. ఈ సమావేశంలో పార్టీ జిల్లా కార్యదర్శి దర్శనాల మల్లేష్, సీనియర్ నాయకులు లంకా రాఘవులు, బండి దత్త్రాత్రి, ఆత్రం కిష్టన్న తదితరులు పాల్గొన్నారు.

కళాకారులు రాష్ట్రస్థాయిలో ప్రతిభ కనబర్చాలి



నవతెలంగాణ-ఆదిలాబాద్ టౌన్

జిల్లా స్థాయి పోటీలలో కళాకారులు పాల్గొని, ప్రతిభను కనబర్చి రాష్ట్ర స్థాయి పోటీలలో రాణించాలని జిల్లా కలెక్టర్ సిక్తా పట్నాయక్ అన్నారు. బుధవారం జిల్లా పరిషత్ సమావేశ మందిరంలో జిల్లా స్థాయి యూత్ ఫెస్టివెల్‌ను కలెక్టర్, అదనపు కలెక్టర్‌తో కలిసి జ్యోతి ప్రజ్వలన చేసి ప్రారంభించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ కరోనా వలన యూత్ ఫెస్టివెల్ గత సంవత్సరం నిర్వహించుకోలేక పోయామని అన్నారు. ఈ సంవత్సరం పండుగ వాతావరణంలో కళాకారులు యూత్ ఫెస్టివల్‌లో పాల్గొని వారి ప్రతిభను ప్రదర్శించి, రాష్ట్ర స్థాయి పోటీలకు పాల్గొనే విధంగా కృషి చేయాలనీ అన్నారు. ఈ యూత్ ఫెస్టివెల్‌లో సుమారు 500 మంది కళాకారులు పాల్గొంటున్నారని తెలిపారు. ఫోక్ డ్యాన్స్, సాంప్రదాయ నృత్యాలు, పాటలు, తదితర పోటీలలో కళాకారులు పాల్గొంటున్నారని తెలిపారు. గతంలో రాష్ట్ర స్థాయిలో నిర్వహించిన పోటీలలో జిల్లాలోని కళాకారులకు మంచి గుర్తింపు రావడం జరిగిందని అన్నారు. ఇటీవల కాలంలో సైన్స్ ఫెర్, డ్యాన్స్, చిత్ర లేఖనం వంటి పోటీలలో రాష్ట్ర స్థాయి అవార్డులు రావడం జరిగిందని అన్నారు. జిల్లా సంస్కృతిని చాటి చెప్పేలా కళాకారులు వారి ప్రతిభను కనబరచాలని అన్నారు. ఓటర్ నమోదు కార్యక్రమంలో భాగంగా నిర్వహించిన స్వీప్ కార్యక్రమాలలో యువత పాల్గొనడం జరిగిందని కలెక్టర్ అన్నారు. స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ రిజ్వాన్ బాషా షేక్ మాట్లాడుతూ జిల్లాలోని కళాకారులు రాష్ట్ర స్థాయి యూత్ ఫెస్టివెల్‌లో ప్రతిభను చాటి జిల్లాకు పేరు తీసుకురావాలని అన్నారు. డ్యాన్స్, స్పోర్ట్స్ వంటి కార్యక్రమాలలో యువత పాల్గొనాలని అన్నారు. జిల్లా యూత్ ఫెస్టివెల్‌లో జూరి మెంబర్స్‌లను మెప్పించేలా ప్రతిభను కనబరిచి గెలుపొందాలని కళాకారులను కోరారు. అనంతరం కళాకారులు ప్రదర్శించి నృత్యాలను తిలకించారు. ఈ కార్యక్రమంలో ట్రైనీ సహాయ కలెక్టర్ పి.శ్రీజ, జిల్లా యువజన సంక్షేమ అధికారి వెంకటేశ్వర్లు, కళాకారులు, జూరి సభ్యులు పాల్గొన్నారు.

ఇష్టపడి చదవాలి

నవతెలంగాణ-నార్నూర్

విద్యార్థులు కళాశాలకు సక్రమంగా హాజరై ఇష్టపడి చదువుకోవాలని ఎస్సై మహేందర్ సూచించారు. బుధవారం మండల కేంద్రంలోని ప్రభుత్వ జూనియర్ కళాశాలను సందర్శించారు. మొదటి సారిగా కళాశాలకు వచ్చిన ఎస్సైను కళాశాల సిబ్బంది శాలువాతో సన్మానించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ విద్యార్థులు చదువులో రాణించాలని అన్నారు. సెల్‌ఫోన్‌కు దూరంగా ఉండాలని , కష్టపడి చదివి, ప్రతిభ కనబర్చాలని అన్నారు. ప్రతి ఒక్కరూ సైబర్ నేరాల పట్ల అవగాహనా కలిగి ఉండాలని అన్నారు. కార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపల్ పి ఉదయ్ కుమార్, ఎన్ఎస్ఎస్ ప్రోగ్రాం అధికారి కాంబ్లే బాలాజీ, వెంకటరమణ, నాగేశ్వరరావు, సుజాత, శారద, గజానంద్, కృష్ణవేణి, సిహెచ్ రుక్మిణి పోలీసు సిబ్బంది ఉన్నారు.

పెండింగ్‌లోని దరఖాస్తులను పరిశీలించాలి

నవతెలంగాణ-ఆదిలాబాద్ కలెక్టరేట్

ధరణి, జీఓ నెం.58, 59 క్రింద పెండింగ్‌లో ఉన్న దరఖాస్తులను పరిశీలించి చర్యలు చేపట్టాలని రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి సోమేష్ కుమార్ అన్నారు. బుధవారం హైదరాబాద్ నుండి కలెక్టర్లు, అదనపు కలెక్టర్లతో ధరణి, క్రీడా ప్రాంగణాలు, బృహత్ పల్లె ప్రకృతి వనాలు, తదితర అంశాలపై టెలికాన్ఫరెన్స్ నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ సిక్తా పట్నాయక్ మాట్లాడుతూ జిల్లాలో బృహత్ పల్లె ప్రకృతి వనాల ఏర్పాటుకు వంద శాతం ప్రభుత్వ భూములు గుర్తించామని అన్నారు. ఇప్పటి వరకు 85 బృహత్ పల్లె ప్రకృతి వనాల పనులు చేపట్టి 69 పూర్తిచేశామని తెలిపారు. ధరణి పోర్టల్‌లో 479 దరఖాస్తులు పెండింగ్‌లో ఉన్నాయని అన్నారు. జీఓ నెం. 59 క్రింద అందిన దరఖాస్తులను పరిశీలించి చర్యలు తీసుకుంటున్నామని కలెక్టర్ తెలిపారు. ఈ టెలి కాన్ఫరెన్స్‌లో అదనపు కలెక్టర్లు రిజ్వాన్ బాషా షేక్, ఎన్.నటరాజ్, ట్రైనీ సహాయ కలెక్టర్ పి.శ్రీజ, ఆర్డీఓ రమేష్ రాథోడ్, డీఆర్డీఓ కిషన్, జెడ్పీ సీఈఓ గణపతి, అదనపు డీఆర్డీఓ రవీందర్ రాథోడ్, ఇతర అధికారులు పాల్గొన్నారు.

BEFORE THE HON'BLE DEPUTY REGISTRAR OF CHITS / ARBITRATOR, AT ADILABAD
ARB. No. 199 Of 2022

Between:-
M/s. Kapil Chits [Kakatiya] (Pvt) Ltd., Br. Nirmal. .... Disputant
And
RAMESH DHATRIKA & Others .... Opponents

To,
OP-3 Mr. SRINIVAS SONTA, S/o. SAYANNA, aged about 44 years, Occ: School Asst, Z.P.S.S,Ponkal, R/o. H.No. 7-2-83/44/A2, Indranagar, Nirmal, Dist : Nirmal, TELANGANA.

NOTICE

WHEREAS the disputant Chit Fund Company, has instituted the above said dispute for recovery of money and the same is posted for your appearance in the said Court on the 21-01-2023 by 10:30 a.m. If you failed to attend the said Court on the said date, the matter will be heard and decided as Exparte.

// BY ORDER OF THIS COURT //
Foreman for the Disputant, Nirmal.

BEFORE THE HON'BLE DEPUTY REGISTRAR OF CHITS / ARBITRATOR, AT ADILABAD
ARB. No. 191 Of 2022

Between:-
M/s. Kapil Chits [Kakatiya] (Pvt) Ltd., Br. Bhainsa. .... Disputant
And
MOHAN RATHOD, & Others .... Opponents

To,
OP-1 Mr. MOHAN RATHOD, S/o. GANPATH, aged about: 51years, Occ: Mandal Surveyor- Tahsildar Office-Bhainsa, R/o. H.No.4-3-2/6/1, Vill: Brahmeshwar, Marlagonda, Mdl: Kubeer, Dist: Nirmal, TELANGANA
OP-3 Mr. KRISHNA CHAVAN, S/o. MOTHILAL, aged about 25 years, Occ: Police Constable PC No-3556-Khanapur, R/o. H,NO:1-67,Vill: Mahagaon, Mdl: Narnoor, Dist: Adilabad, TELANGANA.

NOTICE

WHEREAS the disputant Chit Fund Company, has instituted the above said dispute for recovery of money and the same is posted for your appearance in the said Court on the 21-01-2023 by 10:30 a.m. If you failed to attend the said Court on the said date, the matter will be heard and decided as Exparte.

// BY ORDER OF THIS COURT //
Foreman for the Disputant, Bhainsa.

BEFORE THE HON'BLE DEPUTY REGISTRAR OF CHITS / ARBITRATOR, AT ADILABAD
ARB. No. 177 Of 2022

Between:-
M/s. Kapil Chits [Kakatiya] (Pvt) Ltd., Br. Nirmal. .... Disputant
And
RAMU JEEDULA, & Others .... Opponents

To,
OP-3 Mr/Mrs. ABDUL ZAMEER, S/o. MOHAMMAD ABDUL GANI, aged about 52 years, Occ: Police Constable -2142 PS C C S Nirmal, R/o. H.No.7-7-44/56, Vidyanagar, Adilabad, Dist: Adilabad, TELANGANA.
OP-5 Mr/Mrs. GOVARDHAN ASURI, S/o. VENKATA RAMANAIAH, aged about 47 years, Occ: Panchayath Secretary - G P Wadyal, R/o. H.No.30-146, Sri Ram Nagar, Vill& Mdl: Khanapur, Dist: Nirmal, TELANGANA.

NOTICE

WHEREAS the disputant Chit Fund Company, has instituted the above said dispute for recovery of money and the same is posted for your appearance in the said Court on the 21-01-2023 by 10:30 a.m. If you failed to attend the said Court on the said date, the matter will be heard and decided as Exparte.

// BY ORDER OF THIS COURT //
Foreman for the Disputant, Nirmal.

BEFORE THE HON'BLE DEPUTY REGISTRAR OF CHITS / ARBITRATOR, AT ADILABAD
ARB. No. 198 Of 2022

Between:-
M/s. Kapil Chits [Kakatiya] (Pvt) Ltd., Br. Nirmal. .... Disputant
And
RANJEETH RATHOD, & Others .... Opponents

To,
OP-1 Mr. RANJEETH RATHOD, S/o. GOVIND RAO, aged about: 37 years, Occ: S.G.T-M.P.P.S,Waddarguda, R/o. H.No. 3-89, Vill: Mothi Pathar, Mdl: Sirpur - U, Dist: Komaram Bheem(Asifabad), TELANGANA.
OP-3 Mr. ANAR SINGH JADHAV, S/o. BALAJI, aged about 38 years, Occ: School Asst. GAHS, Marlawai, R/o. H.No.1-71, Vill: Hasnapur, Mdl: Utnoor, Dist: Adilabad, TELANGANA.

NOTICE

WHEREAS the disputant Chit Fund Company, has instituted the above said dispute for recovery of money and the same is posted for your appearance in the said Court on the 21-01-2023 by 10:30 a.m. If you failed to attend the said Court on the said date, the matter will be heard and decided as Exparte.

// BY ORDER OF THIS COURT //
Foreman for the Disputant, Nirmal.

BEFORE THE HON'BLE DEPUTY REGISTRAR OF CHITS / ARBITRATOR, AT ADILABAD
ARB. No. 192 Of 2022

Between:-
M/s. Kapil Chits [Kakatiya] (Pvt) Ltd., Br. Bhainsa. .... Disputant
And
PULI PEDDA SAYANNA, & Others .... Opponents

To,
OP-1 Mr. PEDDA SAYANNA PULI, S/o. S/o. PEDDA KONDANNA, aged about: 42years, Occ:Agriculture, R/o. H.No. 7-8/3, Vill & Mdl. Lokeshwaram, Dist: Nirmal, TELANGANA.
OP-3 Mr. GANGADHER ALLAGATLA, S/o GANGARAM, aged about 40 years, Occ: School Asst. M.P.U.P.S-Godisera, Mdl: Lokeshwaram, R/o. H.No. 2-82, Vill & Mdl: Lokeshwaram,Dist. Nirmal, TELANGANA.

NOTICE

WHEREAS the disputant Chit Fund Company, has instituted the above said dispute for recovery of money and the same is posted for your appearance in the said Court on the 21-01-2023 by 10:30 a.m. If you failed to attend the said Court on the said date, the matter will be heard and decided as Exparte.

// BY ORDER OF THIS COURT //
Foreman for the Disputant, Bhainsa

BEFORE THE HON'BLE DEPUTY REGISTRAR OF CHITS / ARBITRATOR, AT ADILABAD
ARB. No. 194 Of 2022

Between:-
M/s. Kapil Chits [Kakatiya] (Pvt) Ltd., Br. Nirmal. .... Disputant
And
ISMAIL KHAN MD, & Others .... Opponents

To,
OP-1 Mr. ISMAIL KHAN MD, S/o. MOHD HAMEED KHAN, aged about: 62years, Occ: Asst. Sub Inspector of Police- PS, Khanapur, R/o. H.No. 11-91, Vidya Nagar, Post & Mdl: Khanapur, Dist: Nirmal
OP-3 Mr. BHEEMESHWAR GANDLA, S/o. RAJANNA, aged about 31 years, Occ: Police Constable-3042, PS, Khanapur, R/o. H.No. 4-51, Sai Nagar, Post & Mdl: Khanapur, Dist: Nirmal
OP-5 Mr. VENKAT RAMANA NAROJU, S/o. BRAHMMAIAH, aged about 42 years, Occ: Police Constable-2822, PS, Khanapur, R/o. HNO 5-67, Vill: Sonala, Mdl: Boath, Dist: Adilabad
OP-6 Mr. MOHAMMED SIKANDER AHMED, S/o. MOHAMMED ISMAIL KHAN, aged about 29 years, Occ: Business, R/o. HNO 11-91, Vidya Nagar, Post & Mdl: Khanapur, Dist : Nirmal

NOTICE

WHEREAS the disputant Chit Fund Company, has instituted the above said dispute for recovery of money and the same is posted for your appearance in the said Court on the 21-01-2023 by 10:30 a.m. If you failed to attend the said Court on the said date, the matter will be heard and decided as Exparte.

// BY ORDER OF THIS COURT //
Foreman for the Disputant,

BEFORE THE HON'BLE DEPUTY REGISTRAR OF CHITS / ARBITRATOR, AT ADILABAD
ARB. No. 200 Of 2022

Between:-
M/s. Kapil Chits [Kakatiya] (Pvt) Ltd., Br. Nirmal. .... Disputant
And
RAKESH ANGA & Others .... Opponents

To,
OP-3 Mr. LAXMA REDDY PATHIREDDY, S/o. CHINNA REDDY, aged about 51 years, Occ:SGT-MPPS, Dhani, Mdl: Sarangapur, R/o. H.No.1-58, Borigam, Mdl: Sarangapur, Dist :Nirmal, TELANGANA.

NOTICE

WHEREAS the disputant Chit Fund Company, has instituted the above said dispute for recovery of money and the same is posted for your appearance in the said Court on the 21-01-2023 by 10:30 a.m. If you failed to attend the said Court on the said date, the matter will be heard and decided as Exparte.

// BY ORDER OF THIS COURT //
Foreman for the Disputant, Nirmal.

BEFORE THE HON'BLE DEPUTY REGISTRAR OF CHITS / ARBITRATOR, AT ADILABAD
ARB. No. 187 Of 2022

Between:-
M/s. Kapil Chits [Kakatiya] (Pvt) Ltd., Br. Adilabad. .... Disputant
And
JAYASURIYA SINGARI, & Others .... Opponents

To,
OP-3 Mr. KRISHNA KUMAR DASARI, s/o BHUMANNA D, aged about 34 years, Occ: S.G.T Govt.U.P.S. Khanapur., R/o. H,NO:2-80, Laxmipur, Jainath, Adilabad, TELANGANA

NOTICE

WHEREAS the disputant Chit Fund Company, has instituted the above said dispute for recovery of money and the same is posted for your appearance in the said Court on the 21-01-2023 by 10:30 a.m. If you failed to attend the said Court on the said date, the matter will be heard and decided as Exparte.

// BY ORDER OF THIS COURT //
Foreman for the Disputant, Adilabad

కళ్యాణ లక్ష్మి చెక్కుల అందజేత

నవతెలంగాణ-బేల

మండలంలోని ఎంపీడీఓ కార్యాలయంలో బుధవారం కళ్యాణలక్ష్మి, షాదీ ముబారక్ చెక్కులను ఎంపీపీ వనిత ఠాక్రె, జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మెన్ రౌత్ మనోహర్‌తో కలిసి 28 మంది లబ్దిదారులకు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మెన్ మాట్లాడుతూ కళ్యాణలక్ష్మి, షాదీ ముబారక్ పథకం ఆడ పిల్లల తల్లితండ్రులకు భరోసా కల్పిస్తుందని అన్నారు. ఈ కార్యక్రమంలో మండల నాయకులు గంభీర్ ఠాక్రె, సతీష్ పవార్, కళ్లెం ప్రమోద్ రెడ్డి, మంగేష్ ఠాక్రె, సర్పంచ్ వట్టిపెల్లి ఇంద్రశేఖర్, తేజరావ్ వాడ్కర్, సునీల్ గోడం, విపిన్ ఖోడే పాల్గొన్నారు.

శాస్త్ర సాంకేతిక ఫలాలు పేదవాళ్లకు అందాలి

- ఐటీడీఏ ప్రాజెక్టు ఆఫీసర్ కర్నాటి వరుణ్ రెడ్డి

నవతెలంగాణ-బజార్‌హత్నూర్

శాస్త్ర సాంకేతిక ఫలాలు ప్రతి పేదవాడికి అందినప్పుడే నిజమైన అభివృద్ధి సాధ్యపడుతుందని ఐటీడీఏ ప్రాజెక్టు ఆఫీసర్ కర్నాటి వరుణ్ రెడ్డి పేర్కొన్నారు. మండలంలోని జాతర్ల మోడల్ స్పోర్ట్స్ పాఠశాలలో బోథ్ డివిజన్ పరిధిలోని 14 ఆశ్రమ పాఠశాల డివిజన్ స్థాయి సైన్స్ ఎగ్జిబిషన్‌ను బుధవారం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన ఐటీడీఏ పీఓ వరుణ్ రెడ్డి మాట్లాడుతూ విద్యార్థులు టెక్నాలజీని అందిపుచ్చుకోవాలని సూచించారు. జీవితంలో ఉన్నత స్థానాలకు చేరుకోవాలంటే గెలుపోటములు సహజమని అన్నారు. సైన్స్ పోటీల్లో విజయం సాధించిన విద్యార్థులను అభినందించారు. ఎంపిక కాలేని విద్యార్థులు నిరుత్సాహానికి గురికావద్దని అన్నారు. ఈసారి చేసిన లోటుపాట్లను సరిదిద్దుకొని వచ్చే పోటీల్లో రాణించేందుకు కృషి చేయాలని అన్నారు. శ్రద్ధగా చదువుకొని ఉన్నత శిఖరాలకు చేరుకోవాలని ఆకాంక్షించారు. అనంతరం జెడ్పీటీసీ మల్లెపూల నర్సయ్య మాట్లాడుతూ దేశం సైన్స్‌పరంగా అభివృద్ధి జరగాలని పేర్కొన్నారు. ఇప్పటికే అన్ని రంగాల్లో శాస్త్ర సాంకేతికతకు ఉన్న ప్రాముఖ్యతను వివరించారు. విద్యార్థులు బాగా కష్టపడి తమ కుటుంబాలకు బాసటగా నిలవాలన్నారు. చదువుపై కసి పెంచుకున్నప్పుడే ఉన్నత స్థానాలకు చేరుకుంటారని అన్నారు. విద్యార్థులు తమకు ఇష్టమైన విషయంలో శ్రద్ధచూపాలని, అన్ని సబ్జెక్టుల్లో రాణించాలన్నారు. అందుకు ఉపాధ్యాయుల సహకారం తీసుకోవాలని సూచించారు. డివిజన్ పరిధిలోని 14 ఆశ్రమ పాఠశాలల వారి వారి సైన్స్ ప్రాజెక్టులను ప్రదర్శించారు. ఈ కార్యక్రమంలో స్థానిక సర్పంచ్ లక్ష్మీ జెడ్పీటీసీ మల్లెపూల నర్సయ్య, ఎంపీపీ జయశ్రీ, వైస్ ఎంపీపీ శ్రీనివాస్, ఎంపీటీసీ పెందూర్ ఈశ్వర్, ఐటీడీఏ పాలకమండలి చైర్మెన్ కనక లక్కేరావు, డీడీటీడబ్ల్యూ ఐటీడీఏ ఉట్నూర్ డా.ఎం.దిలీప్ కుమార్, ఏటీడీఓ డి. సౌజన్య, డివిజన్‌లోని 14 పాఠశాలల ప్రధానోపాధ్యాయులు, ప్రాజెక్ట్ గైడ్ టీచర్లు, విద్యార్థులు పాల్గొన్నారు.

బీజేపీ బలోపేతానికి కృషి చేయాలి

నవతెలంగాణ-దిలావర్‌పూర్

బీజేపీ బలోపేతానికి కృషి చేయాలని బీజేపీ నియోజకవర్గ పాలక్ కాటిపెల్లి వెంకటరమణ రెడ్డి అన్నారు. బుధవారం నర్సాపూర్ మండల కేంద్రంలో బీజేపీ మండల కార్యవర్గ సమావేశం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో బూత్ అధ్యక్షులు, ప్రధాన కార్యదర్శిలతో శక్తి కేంద్ర ఇన్‌చార్జిలతో సమావేశం నిర్వహించారు. రాబోయే రోజుల్లో పార్టీని బూత్ స్థాయిలో బలోపేతం చేయడానికి అవసరమైన కార్యాచరణతో పార్టీ బలోపేతానికి కృషి చేసి విజయ తీరాలకు చేర్చాలని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో మండల అధ్యక్షుడు అర్జున్, జిల్లా ప్రధాన కార్యదర్శి రాజు, పార్లమెంట్ కన్వీనర్ భూమయ్య, అసెంబ్లీ కన్వీనర్ మురళీధర్, సీనియర్ నాయకులు మలికార్జున్ రెడ్డి, నర్సాగౌడ్, మిట్టపల్లి రాజేందర్, నరేందర్, శేఖర్, సవీన్, రవీందర్, అశోక్, మహేష్, రవి, దేవేందర్, గంగాధర్, ప్రశాంత్, చరణ్ పాల్గొన్నారు.

మైనార్టీ ఫైనాన్స్ కార్పొరేషన్ చైర్మెన్‌ను కలిసిన మున్సిపల్ చైర్మెన్

నవతెలంగాణ-ఆదిలాబాద్ అర్బన్

రాష్ట్ర మైనార్టీ ఫైనాన్స్ కార్పొరేషన్ చైర్మెన్ మహమ్మద్ ఇంతియాజ్ ఇసాక్‌ను మున్సిపల్ చైర్మెన్ జోగు ప్రేమేందర్ బుధవారం మర్యాదపూర్వకంగా కలిశారు. హైదరాబాద్‌లోని టీఎస్ఎంఎఫ్‌సి చైర్మెన్ కార్యాలయంలో ఆయనను కలిసి పుష్పగుచ్ఛం అందజేశారు. ఇటీవల మైనారిటీలకు రుణాలను అందించే ప్రక్రియను ప్రభుత్వం ప్రారంభించిన నేపథ్యంలో రుణాల పరిమితిని పెంచాలని కోరుతూ వినతిపత్రం అందజేశారు. మైనార్టీల అభ్యున్నతికి ఆయా విభాగాల్లో ఉచిత శిక్షణ తరగతులను అందచేసే విధంగా చూడాలని కోరారు. కంప్యూటర్ శిక్షణ కేంద్రానికి మున్సిపల్ చైర్మెన్ 11 కంప్యూటర్ యూనిట్లను అందజేయగా అందుకు సంబంధించిన అనుమతులు అందించాలని పేర్కొన్నారు. సానుకూలంగా స్పందించిన చైర్మెన్ మహమ్మద్ ఇంతియాజ్ ఇసాక్ త్వరలోనే వాటి పరిష్కారానికి పూర్తి చర్యలు చేపడతామని హామీ ఇచ్చారు. కార్యక్రమంలో రాష్ట్ర మైనారిటీ నాయకులూ మహమ్మద్ అత్తరుల్లా పాల్గొన్నారు.

బోథ్ ఎమ్మెల్యేపై ఆరోపణలు సరైనవి కావు



నవతెలంగాణ-ఆదిలాబాద్ అర్బన్

బోథ్ ఎమ్మెల్యే రాథోడ్ బాపురావుపై ఓ దినపత్రిక వచ్చిన ప్రచురణలు సరైనవి కావని బీఆర్ఎస్ నియోజక వర్గ అధికార ప్రతినిధి మొట్టె కిరణ్ కుమార్ అన్నారు. బుధవారం స్థానిక ప్రెస్ క్లబ్‌లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ ఓ దినపత్రిక బోథ్ నియోజకవర్గంలోని 9మండలాల్లో ఎమ్మెల్యే రాథోడ్ బాపురావు అధికారులను బెదిరింపులకు గురి చేస్తూ అక్రమాలకు పాల్పడుతున్నాడనే తప్పుడు కథనాలు ఎమ్మెల్యే పేరును ప్రస్తావించకుండా ప్రచురించిందని అభ్యంతరం వ్యక్తం చేశారు. ఎమ్మెల్యే అక్రమాలకు పాల్పడినట్లు ఖచ్చితమైన ఆధారాలు ఉంటే సదరు పత్రికా యాజమాన్యం వెంటనే బయటపెట్టి తమ నిజాయితీని నిరూపించుకోవాలని డిమాండ్ చేశారు. మండలాల్లో ఏ అధికారి ఎమ్మెల్యే రాథోడ్ బాపురావుచే వేధింపులకు గురయ్యాడో సాక్షాధారాలతో పత్రికలో ప్రచురించాలని హితవు పలికారు. ఎమ్మెల్యేపై లేఅవుట్ భూముల విషయంలో సదరు పత్రిక చేసిన ఆరోపణలు నిరూపిస్తే ఆ భూములను ప్రజల పేరిట ఉచితంగా పంపిణీ చేస్తామన్నారు. రాష్ట్రంలో ఎక్కడలేని విధంగా 3వేల ఎకరాలలో దళిత బస్తీ భూములను దళితులకు పంపిణీ చేసిన ఘనత తమ నాయకుడిదేనని దళితులు ఆ విషయంలో ఆనందంగా ఉన్నారని పేర్కొన్నారు. భూముల విషయంలో తప్పుడు ఆరోపణలు చేసిన పత్రిక యాజమాన్యానికి ధైర్యం ఉంటే తాంసి, తలమడుగు, భీంపూర్ దళిత బస్తీలకు వెళ్లి ప్రజల నుంచి వాస్తవ సమాచారం సేకరించాలని అన్నారు. తమ నాయకుడిపై అవాస్తవాలు ప్రచురిస్తే ఊరుకునేది లేదని న్యాయపరంగా పత్రికా యాజమాన్యంపై న్యాయస్థానంలో తేల్చుకుంటామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో తలమడుగు, భీంపూర్, ఇచ్చోడ, గుడిహత్నూర్ మండలాల బీఆర్ఎస్ పార్టీ కన్వీనర్లు తోట వెంకటేష్, మేకల నాగయ్య, ఏనుగు కృష్ణారెడ్డి, కరాడ్ బ్రహ్మానంద్ పాల్గొన్నారు.

అనుదినం జనస్వరం
www.navatelangana.com
నవతెలంగాణ
సమగ్ర తెలుగు దినపత్రిక

ఇంటింటికి ఇంకుడు గుంతలు నిర్మించుకోవాలి

నవతెలంగాణ-ఆసిఫాబాద్



ఇంటింటికి ప్రతి ఒక్కరూ ఇంకుడు గుంతలను నిర్మించుకోవాలని డీఆర్డీఓ సురేందర్ అన్నారు. బుధవారం మండలంలోని బాబాపూర్ గ్రామపంచాయతీ లో స్వచ్ భారత్ మిషన్ పథకంలో నిర్మించిన ఇంకుడు గుంతలు, వ్యక్తిగత మరుగుదొడ్ల నిర్మాణ పనులను పరిశీలించారు. ఈ సందర్భంగా వ్యక్తిగత మరుగుదొడ్ల నిర్మాణంలో రెండు గుంతలను ఏర్పాటు చేసుకోవాలని సూచించారు. మరుగుదొడ్లకు ఒక గుంత ఏర్పాటు చేసుకున్న ఇండ్లను పరిశీలించి రెండు గుంతలను ఏర్పాటు చేసుకోవాలని వాటి వలన కలిగే ప్రయోజనాలను ఆయన వివరించి గ్రామస్తులకు అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో ఎంపీఓ ప్రసాద్, సర్పంచ్ చునార్కర్ లక్ష్మీ రాందాస్, పంచాయతీ కార్యదర్శి దేవరాజ్ ఎంపీటీసీ లింగు పాల్గొన్నారు.

నేటి టీఎల్ఎం మేళాకు హాజరుకావాలి

నవతెలంగాణ-సిర్పూర్(టి)

రాష్ట్ర ప్రభుత్వం విద్యారంగంలో తీసుకొస్తున్న నూతన పద్ధతులపై సమావేశం నిర్వహించనున్నట్టు ఇన్‌చార్జి ఎంఈఓ సోమయ్య బుధవారం ఒక ప్రకటనలో తెలిపారు. ఎంఈఓ వివరాల ప్రకారం ప్రభుత్వం విద్యారంగంలో నూతనంగా టీచింగ్, లెర్నింగ్ మెటీరియల్ మేళాను రాష్ట్రవ్యాప్తంగా నిర్వహిస్తుందని, దీనిలో భాగంగా గురువారం జెడ్పీహెచ్ఎస్ పాఠశాలలో ఉదయం 10 గంటలకు ఈ మేళాను నిర్వహించనున్నట్టు, ఈ కార్యక్రమానికి స్థానిక ప్రజా ప్రతినిధులు, జిల్లా విద్యాశాఖ అధికారి పాల్గొననున్నారని ఆయన తెలిపారు. సమావేశానికి మండలంలోని వివిధ పాఠశాలల ఉపాధ్యాయులు హాజరుకావాలని ఆయన కోరారు.

పవర్ ప్లాంట్ పీపీఏ పొడిగించాలి

నవతెలంగాణ-మంచిర్యాల

రంగంపేటలోని శాలివాహన బయోమాస్ పవర్ ప్లాంట్‌ను పీపీఏ పొడిగించి యథావిధిగా ప్లాంటును నడిపించాలని కోరుతూ బుధవారం కంపెనీ ముందు కార్మికులు నిరసన దీక్ష చేపట్టారు. పాత మంచిర్యాల రంగపేట రోడ్డులో శాలివాహన 6 మెగావాట్ల పవర్ ప్లాంట్ నిర్మించి విద్యుత్ ఉత్పత్తి గత ఏడాది అంటే 2022వ సంవత్సరం డిసెంబర్ 6న ప్రభుత్వంతో ప్లాంట్ చేసుకున్న పవర్ పర్చేస్ అగ్రిమెంట్(పి.పి.ఏ) ముగిసిందని, దీంతో కంపెనీ మూసివేయడంతో కార్మికుల పరిస్థితి అగమ్యగోచరంగా మారిందని తెలిపారు. కంపెనీలో సుమారుగా 200 మంది కార్మికులకు పైగా పనిచేస్తూ జీవనం సాగిస్తున్నారని కార్మిక సంఘం నాయకులు తెలిపారు. తెలంగాణ ప్రభుత్వం స్పందించి పవర్ ప్లాంట్‌నకు మరో 10 సంవత్సరాల పాటు పి.పి.ఏ.ను పొడిగించి,పవర్ ప్లాంటులో విద్యుత్ ఉత్పత్తి ప్రారంభించి పవర్ ప్లాంట్ కార్మికులను ఆదుకోవాలని కోరారు. నిరాహారదీక్షలో నాయకులు ఎడ్ల శ్రీనివాస్, చెట్టి శ్రీనివాస్,కుంటాల శంకర్,ప్రసాద్,కనుకుంట్ల సుదీర్,సగ్గుర్తి ఆనందరావు,నిమ్మరాజుల సత్యం, కార్మికులు పాల్గొన్నారు.

దంతన్‌పల్లి భీమయ్యక్ పూజ పోస్టర్‌ల ఆవిష్కరణ

నవతెలంగాణ- ఆసిఫాబాద్

తిర్యాని మండలంలోని దంతన్ పల్లిలో ఈ నెల19నుండి 21 వరకు నిర్వహించే భీమయ్యక్ పూజ జాతర పోస్టర్లను గిరిజన సంక్షేమ శాఖ కమీషనరు కార్యాలయంలో గిరిజన డిప్యూటీ సెక్రటరీ గవర్నమెంట్ ఆఫ్ ఇండియా న్యూఢిల్లీ మనోజ్ కుమార్ సింగ్ విడుదల చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గిరిజన సంస్కృతి ఉట్టిపడేలా వేడుకలు నిర్వహించాలని సూచించారు. జాతర విశేషాలు, ప్రాసస్తిని కమిటీ సభ్యులు ఆయనకి వివరించారు. ఈ కార్యక్రమంలో తెలంగాణ రాష్ట్ర గిరిజన మ్యూజియం అధికారి సత్యనారాయణ, ఆలయ కమిటీ అధ్యక్షుడు ఆత్రం లక్ష్మణ్, నిర్వహణ కమిటీ చైర్మన్ ఆత్రం గంగారాం, జాతర నిర్వహణ కమిటీ సభ్యులు ఆత్రం షేకురావ్, ఆత్రం భీంరావ్ పాల్గొన్నారు.

శ్రీరాంపూర్ ఏరియా కన్వీనర్‌గా బరపాట్ మారుతి

నవతెలంగాణ-నస్పూర్

సింగరేణి ఎంప్లాయిస్ బ్యాక్‌వర్డ్ క్లాస్, ఓబీసీ ఎంప్లాయిస్ అసోసియేషన్ శ్రీరాంపూర్ ఏరియా కన్వీనర్ గా బరపాటి మారుతిని నియమిస్తున్నట్లు అధ్యక్షుడు నాగేశ్వరరావు ఒక ప్రకటనలో తెలిపారు. శ్రీరాంపూర్ ఏరియా బీసీ ఎంప్లాయిస్ సంక్షేమం, రక్షణ విషయంలో ముందుండి ఉద్యోగులను ఐక్యతగా ఉంచాలని కోరారు.

రుణాల కోసం దరఖాస్తుల స్వీకరణ

నవతెలంగాణ-సిర్పూర్(టి)

తెలంగాణ మైనార్టీ కార్పొరేషన్ రుణాల కోసం దరఖాస్తులు స్వీకరిస్తున్నట్టు ఎంపీడీఓ రాజేశ్వర్ బుధవారం ఒక ప్రకటనలో తెలిపారు. ఎంపీడీఓ వివరాల ప్రకారం 2022-23 ఆర్థిక సంవత్సరానికి గాను మైనార్టీ కార్పొరేషన్ ద్వారా రుణాల కోసం దరఖాస్తులను ఈ నెల 5వ తేదీ వరకు ఆన్‌లైన్ ద్వారా దరఖాస్తు చేసుకోవాలని, సంబంధిత ధ్రువీకరణ పత్రాలను మండల పరిషత్ కార్యాలయంలో అందజేయాలని, అలాగే మైనార్టీ రుణాల కోసం గతంలో ఆన్‌లైన్ ద్వారా దరఖాస్తు చేసుకున్న అభ్యర్థులు కూడా దీనికి అర్హులని తెలిపారు. మైనార్టీలు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని కోరారు.

మిడ్ లెవల్ హెల్త్ ప్రొవైడర్ పోస్టులకు దరఖాస్తుల ఆహ్వానం

నవతెలంగాణ-ఆసిఫాబాద్

జిల్లాలో హెల్త్ వెల్నెస్ సెంటర్‌లలో పనిచేయడానికి మిడ్ లెవెల్ హెల్త్ ప్రొవైడర్ పోస్టులకు దరఖాస్తులు ఆహ్వానిస్తున్నట్లు జిల్లా వైద్యాధికారి ప్రభాకర్‌రెడ్డి బుధవారం ఒక ప్రకటనలో పేర్కొన్నారు. ఈనెల 7వ తేదీ లోపు జిల్లా కార్యాలయంలో దరఖాస్తులు సమర్పించాలని పేర్కొన్నారు. పూర్తి వివరాలకు వైద్యాధికారి వెబ్ సైట్‌ను సంప్రదించాలని సూచించారు.

తెలంగాణ మాలమహానాడు క్యాలెండర్ ఆవిష్కరణ

నవతెలంగాణ-పెంచికల్‌పేట్

మండలకేంద్రంలోని పోలీస్‌స్టేషన్‌లో తెలంగాణ మాలమహానాడు కొమురం భీం జిల్లా 2023 నూతన సంవత్సరం క్యాలెండర్‌ను ఎస్ఐ విజయ్, జిల్లా అధ్యక్షుడు డోంగ్రి శ్రీనివాస్ ఆధ్వర్యంలో బుధవారం ఆవిష్కరించారు. కార్యక్రమంలో మాలమహానాడు జిల్లా యూత్ వైస్ ప్రెసిడెంట్ పట్టల నాగరాజు, మండలాధ్యక్షుడు మేకల హన్మంతు, యూత్ అధ్యక్షుడు పురుషోత్తం, యూత్ వైస్ ప్రెసిడెంట్ బబ్బెర అంజన్న పాల్గొన్నారు.

ప్రమాదరహిత ఉత్పత్తిని సాధించాలి

నవతెలంగాణ-నస్పూర్

ప్రమాదరహిత ఉత్పత్తిని సాధించిన నాడే అసలైన ఉత్పత్తిని సాధించినట్లుగా భావించాలని శ్రీరాంపూర్ ఏరియా జనరల్ మేనేజర్ బి.సంజీవరెడ్డి అన్నారు. బుధవారం శ్రీరాంపూర్ ఏరియాలోని ఆర్కే5,6 గనులను సందర్శించి ఉద్యోగులందరికీ నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలియజేశారు.శ్రీరాంపూర్ ఏరియా గనులలో ఆర్కే5 అన్ని గనులలో ఉత్తమమైన గనిగా కొనసాగుతుందని, ఇది ఇలాగే కొనసాగించాలని ఆకాంక్షించారు. తమ తమ విధుల్లో పూర్తి అవగాహనతో ఉండి, పని పట్ల అప్రమత్తత కలిగి ఉండాలని, ప్రస్తుత కాలానుగుణంగా నడుచుకోవాలని తెలిపారు. ఉద్యోగులందరూ రక్షణ పరికరములను ధరిస్తూ, రక్షణ సూత్రాలను పాటిస్తూ ప్రమాదరహిత పని సంస్కృతిని పెంపొందించుకోవాలని కోరారు. ఆర్కే5 గనిని సందర్శించిన అనంతరం జీఎం సంజీవరెడ్డిని ఆర్కే 6 గని మేనేజర్ అబ్దుల్ ఖాదీర్ ,అధికారులు ,యూనియన్ ప్రతినిధులు శాలువాతో సత్కరించారు.ఈ కార్యక్రమములో ఆర్కే6 గని మేనేజర్ తిరుపతి, టీబీజీకేఎస్ నాయకులు సురేందర్ రెడ్డి, సింగరేణి అధికారులు, టీబీజీకేఎస్ నాయకులు, కార్మికులు తదితరులు పాల్గొన్నారు.

తహసీల్దార్‌కు ఫిర్యాదు

నవతెలంగాణ-కాగజ్‌నగర్

పద్మశాలి సంఘం ఎన్నికలలో ప్రజాస్వామ్యబద్ధంగా బ్యాలెట్ పద్ధతి ద్వారా ఎన్నికైన అధ్యక్షుడిని కాకుండా ఇతరులచే కుల ధృవీకరణలో అనధికారికంగా సంతకాలు చేయిస్తున్న వారిపై చర్యలు తీసుకోవాలని కోరుతూ పద్మశాలి సంఘం నాయకులు బుధవారం తహసీల్దార్ ప్రమోద్‌కు ఫిర్యాదు చేశారు. 2022, జనవరి రెండో తేదీన ఎన్నికలు జరగగా, అధ్యక్షులుగా దాసరి వెంకటేష్ ఎన్నికయ్యారని, మూడేళ్ల కాల వ్యవధి ఉండగా వ్యవధి ముగియకముందే అనధికారికంగా ఇతరులు కుల ధృవీకరణ పత్రాల జారీ కోసం ఇతరులు సంతకాలు చేస్తున్నారని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో సంఘం అధ్యక్షులు దాసరి వెంకటేష్, ప్రధాన కార్యదర్శి కొంగ సత్యనారాయణ, నాయకులు నులిగొండ సత్యనారాయణ, గడదాసు నారాయణ పాల్గొన్నారు.

ఎస్పీఎం పున:ప్రారంభంలో కమీషన్ల కక్కుర్తి

- శ్రామికుల శ్రమను దోచుకుంటున్న జేకే యాజమాన్యం
- బీఎస్పీ రాష్ట్ర అధ్యక్షులు ఆర్ఎస్ ప్రవీణ్‌కుమార్

నవతెలంగాణ-కాగజ్‌నగర్

సిర్పూరు పేపర్ మిల్లు పున:ప్రారంభంలో స్థానిక ఎమ్మెల్యే కోనేరు కోనప్ప, పరిశ్రమల శాఖ మంత్రి కేటీఆర్‌లు కమీషన్ల కోసం కక్కుర్తి పడ్డారని బీఎస్పీ రాష్ట్ర అధ్యక్షులు ఆర్ఎస్ ప్రవీణ్‌కుమార్ మండిపడ్డారు. బుధవారం స్థానికంగా ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. ఈ మిల్లు పున:ప్రారంభానికి తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం 12 రకాల రాయితీలు ఇచ్చి జేకే యాజమాన్యానికి లబ్ధి చేకూర్చేలా చేసి కమీషన్లు దండుకున్నారని ఆరోపించారు. కాలుష్యం, దుర్గంధంతో స్థానికులు వ్యాధుల బారిన పడితే ఉపాధి అవకాశాలు మాత్రం స్థానికేతరులకు ఇస్తున్నారని మండిపడ్డారు. బీసీ, ఎస్సీ, ఎస్టీ, మైనార్టీ రిజర్వేషన్లు పెంచడం ఇష్టం లేకనే సీఎం కేసీఆర్ అసెంబ్లీ శీతాకాల సమావేశాలు పెట్టడం లేదని అన్నారు. 317 జీఓ వల్ల కుంరంభీం ఆసిఫాబాద్ జిల్లా నిరుద్యోగులు తీవ్రంగా నష్టపోతున్నారని అన్నారు. జీఓ నెంబర్ 3ని పునరుద్ధరించాలని డిమాండ్ చేశారు. పోడు భూములకు పట్టాలు ఇవ్వకుండా సర్వేపేరుతో కాలయాపన చేస్తున్నారని అన్నారు. బహుజన రాజ్యాధికార పాదయాత్రలో భాగంగా బుధవారం ఆయన పట్టణంలోని తీరందాజ్‌బస్తీ, నౌగాం బస్తీ, రాజీవ్‌నగర్, పోచమ్మ బస్తీ, ఇందిరామార్కెట్‌లో పర్యటించారు. తీరందాజ్‌బస్తీకి చెందిన పలువురు బీఎస్పీలో చేరగా వారికి నీలి కండువాలు కప్పారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర కార్యదర్శి సిడం గణపతి, నియోజకవర్గ ఇన్‌ఛార్జి అర్షద్‌హుస్సేన్, అధ్యక్షులు దుర్గం ప్రవీణ్, నాయకులు నక్క మనోహర్, రాం ప్రసాద్ పాల్గొన్నారు.





కులవృత్తినే నమ్ముకున్న కుమ్మరులు ఎదిగేల చూస్తాం



నవతెలంగాణ-కౌటాల

కులవృత్తినే నమ్ముకొని జీవనం సాగిస్తున్న కుమ్మరులు ఆర్థికంగా ఎదిగేలా చూస్తామని జిల్లా బీసీ అధికారి సత్యనారాయణరెడ్డి, జిల్లా టూరిజం అధికారి రామకృష్ణ అన్నారు. బుధవారం మండలంలోని తలోడి గ్రామంలో మట్టిపాత్రల తయారీ శిక్షణ ముగింపు కార్యక్రమంలో వారు మాట్లాడుతూ కుమ్మరులు కొత్త పద్ధతుల ద్వారా మట్టిపాత్రలను తయారుచేసి వాటితో జీవనం సాగించడానికి ఆర్థికంగా అభివృద్ధి చెందాలన్నారు. తలోడి గ్రామంలో పక్షం రోజుల పాటు శిక్షణ ఇచ్చినట్టు, అనంతరం వారికి ప్రభుత్వం తరపున సబ్సిడీ యంత్రాలు అందించనున్నట్టు తెలిపారు. కుమ్మరులు తయారుచేసిన పాత్రలను అమ్ముకొనేందుకు ఉన్నతాధికారులతో మాట్లాడి ఒక ప్రదేశాన్ని ఎంపికచేయనున్నట్టు వారు తెలిపారు. నేటి సమాజంలో అల్యూమీనియం, ఇతరత్ర పాత్రలు వాడడం ఎక్కువగా పెరిగిందని, వాటివల్ల అనేక రకాల వ్యాధులు వస్తున్నాయని అదే మట్టిపాత్రలో అయితే ఎలాంటి వ్యాధులు సోకకుండా ఉపయోగపడుతాయన్నారు. మట్టితో తయారుచేసిన పాత్రలు నీటి బాటిల్లు, ఫిల్టర్లు, దీపాలు, చాయికప్పు, సాసర, పూలకుండీలు, రొట్టెలు కాల్చే పెనములు, కడాయిలు, గృహోపకరణాలకు ఉపయోగపడే వస్తువులు తయారుచేసే విధానాన్ని శిక్షణ కాలంలో నేర్పించారు. మట్టిపాత్రలు తయారుచేయడం చాలా అభినందనీయమన్నారు. తయారుచేసిన వస్తువులను ప్రభుత్వం కొనుగోలు చేయడానికి అవకాశం కల్పించేలా చూస్తామన్నారు. అనంతరం కుమ్మరులు అడవుల నుండి కట్టెలు తెచ్చేందుకు అనుమతి కల్పించాలని వారు కోరారు. ఉన్నతాధికారులతో మాట్లాడి మట్టిపాత్రలు కాల్చుకోవడానికి కావాల్సిన ఏర్పాట్లను చూస్తామని అధికారులు వారికి భరోసా కల్పించారు. కార్యక్రమంలో సర్పంచ్ సోల్ల శంకరమ్మ, ఏపీఎం వెంకటరమణ, కుమ్మరి సంఘం జిల్లా అధ్యక్షుడు మల్లేష్ పాల్గొన్నారు.

విద్యార్థిని బలిగొన్న నిందితుల అరెస్టు

- వన్యప్రాణుల వేటకై తీగలు అమర్చిన నలుగురి రిమాండ్
- కాగజ్‌నగర్ రూరల్ సీఐ నాగరాజు

నవతెలంగాణ-కాగజ్‌నగర్ రూరల్

వన్యప్రాణుల వేటకోసం అమర్చిన విద్యుత్ తీగలు తగిలి విద్యార్థి బలైన ఘటనలో నలుగురు నిందితులను అరెస్టు చేసి రిమాండ్ కు తరలించినట్టు రూరల్ సీఐ నాగరాజు తెలిపారు. సీఐ కార్యాలయంలో బుధవారం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో వివరాలు వెల్లడించారు. మండలంలోని కోసిని గ్రామానికి చెందిన ఆదె విష్ణు(17) రెబ్బెన ప్రభుత్వ జూనియర్ కళాశాలలో ద్వితీయ సంవత్సరం చదువుతున్నాడు. నూతన సంవత్సర వేడుకల్లో భాగంగా అర్ధరాత్రి పర్దాన్ గూడ సమీపంలో తోటి స్నేహితులతో కలిసి విందు ఏర్పాట్లు చేశారు. భోజనాలు చేసేందుకని స్నేహితులంతా కలిసి సమీపంలోని చెట్టు వద్దకు వెళ్ళే ప్రయత్నం చేశారు. ఈ క్రమంలో ముందు వెళ్తున్న ఆదె విష్ణు పంట పొలాలకు ఏర్పాటు చేసిన విద్యుత్ తీగలు తగిలి అక్కడికక్కడే మృతి చెందాడు. తండ్రి ఆదె క్రిష్ణ ఇచ్చిన ఫిర్యాదు మేరకు రూరల్ ఎస్సై ఏ. సోనియా కేసు నమోదు చేసి విచారణ చేపట్టారు. వన్యప్రాణుల వేటకోసం కోసిని గ్రామానికి చెందిన లెండుగురె హన్మంతు, ఆదె బాపురావు, సొనూలె నగేష్, కొట్రంగి బాపురావులు విద్యుత్ తీగలు అమర్చినట్టు గుర్తించారు. ఈ మేరకు నిందితులు నలుగురిని అదుపులోకి తీసుకుని రిమాండ్‌కు తరలించినట్టు సీఐ తెలిపారు. నిందితుల నుంచి రెండు ద్విచక్ర వాహనాలతో పాటు బెండింగ్ వైర్ స్వాధీనం చేసుకున్నామన్నారు. కేసు విచారణలో చాకచక్యంగా వ్యవహరించిన ఎస్సై సోనియాతో పాటు సిబ్బంది దీపక్, హన్మంతు, శంకర్, రమేశ్ లను సీఐ అభినందించారు. కార్యక్రమంలో రూరల్ ఎస్సై సోనియా పాల్గొన్నారు.



పురుగుల మందు తాగి బాలిక మృతి

నవతెలంగాణ-దహెగాం

మండలంలోని రాళ్లగూడ గ్రామంలో పురుగుల మందు తాగి మైనర్ బాలిక నాగపురి శిరీష(16) ఆత్మహత్య చేసుకున్నట్టు ఎస్ఐ సనత్‌కుమార్ తెలిపారు. ఆయన తెలిపిన వివరాల ప్రకారం పెళ్లి చేసుకుంటానని తల్లి నాగపురి స్వరూపకు తెలపడంతో పెళ్లి వయసు రాలేదని, ఇప్పుడే పెళ్లి వద్దని తల్లి మందలించిందనే కారణంతో మనస్తాపం చెంది బుధవారం ఉదయం తెల్లవారు జామున 4 గంటల ప్రాంతంలో పెరటిలో ఒంటరిగా ఉండడంతో గమనించిన కుటుంబీకులు ఇక్కడ ఎందుకు కూర్చున్నావని ప్రశ్నించగా పురుగుల మందు సేవించానని చెప్పింది. కుటుంబీకులు హుటాహుటిన కాగజ్‌నగర్ ఆస్పత్రికి తరలిస్తుండగా మార్గమధ్యలో మృతిచెందినట్టు పేర్కొన్నారు. మృతురాలి తల్లి ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు నమోదుచేసి దర్యాప్తు చేస్తున్నట్టు ఎస్ఐ పేర్కొన్నారు.

బోదకాల వ్యాధిగ్రస్తులకు మందులు పంపిణీ

నవతెలంగాణ-కౌటాల

మండలంలోని మొగడ్‌దగడ్ గ్రామంలో బోదకాల వ్యాధిగ్రస్తులకు ఎంఎండీపీ మందుల కిట్లను వైద్యాధికారి పల్లవి ఆధ్వర్యంలో బుధవారం అందజేశారు. కార్యక్రమంలో డిప్యూటీ డీఎంహెచ్ఓ సుధాకర్ నాయక్ పాల్గొని బోదకాల వ్యాధితో బాధపడుతున్న ఈ వ్యాధి సోకిన వారి లక్షణాలు, ఇన్ఫెక్షన్‌లు, ఇతర వ్యాధుల గురించి గ్రామస్తులకు అవగాహన కల్పించారు. బోదకాల వ్యాధితో బాధపడుతున్న వారు క్రమం తప్పకుండా మందులు వాడాలని వారికి సూచించారు. మందుల వాడకం, చేతులు శుభ్రం చేసుకొనే విధానం గురించి, గ్రామంలో ప్రతి ఇంటి పరిసరాలను శుభ్రంగా ఉంచుకోవడానికి అవగాహన కల్పించారు. మందులు అయిపోయిన తర్వాత కౌటాల ప్రాథమిక ఆరోగ్యకేంద్రంలో తీసుకోవాలని వ్యాధిగ్రస్తులకు తెలిపారు. కార్యక్రమంలో సర్పంచ్ ఉర్వత్ జీజాబాయి, జిల్లా వైద్యసిబ్బంది రసీద్, ఎగ్జిక్యూటివ్ అశోక్, హెచ్ఈఓ సోనాజీ, హెచ్ఎస్ పావని, హెచ్ఎ శైలేందర్, ఏఎన్ఎంలు, ఆశా కార్యకర్తలు పాల్గొన్నారు.



BEFORE THE HON'BLE DEPUTY REGISTRAR OF CHITS / ARBITRATOR, AT ADILABAD
ARB. No. 160 Of 2022
Between:-
M/s. Kapil Chits [Kakatiya] (Pvt) Ltd., Br. Adilabad.
.... Disputant
And
Amjad Ullah Khan & Others
.... Opponents
To,
OP-2 Mr/Mrs. ABDUL RAHEEM MOHAMMED, S/o. ABDUL MAJEED, aged about 50 years, Occ: MCN Nursing Orderly - Narnoor, R/o. HNO 2-4-63, Bokkalgud, Adilabad, Dist : Adilabad, Telangana.
OP-3 Mr/Mrs. ANIL KUMAR MEGAVATH, S/o SESHA RAO, aged about 48 years, Occ: Helper ,TSRTC - Adilabad, R/o. H.No 3-1-264/8/131//13, Ramdevnagar, Adilabad, Dist : Adilabad, Telangana.
OP-4 Mr/Mrs. ZAMEER KHAN, S/o. JALEEL KHAN, aged about 26 years, Occ: Business J.K Engineering Works, Adilabad, R/o. HNO 2-2-46, Khanapur, Adilabad, Dist : Adilabad, Telangana.
NOTICE
WHEREAS the disputant Chit Fund Company, has instituted the above said dispute for recovery of money and the same is posted for your appearance in the said Court on the 21-01-2023 by 10:30 a.m. If you failed to attend the said Court on the said date, the matter will be heard and decided as Exparte.
// BY ORDER OF THIS COURT //
Foreman for the Disputant, Adilabad-I.

BEFORE THE HON'BLE DEPUTY REGISTRAR OF CHITS / ARBITRATOR, AT ADILABAD
ARB. No. 169 Of 2022
Between:-
M/s. Kapil Chits [Kakatiya] (Pvt) Ltd., Br. Adilabad.
.... Disputant
And
SATISH KUMAR VOJJALA & Others
.... Opponents
To,
OP-2 Mr/Mrs. PRAVEEN KUMAR SAMA, S/o VYKUNTAM S, aged about 46 years, Occ: S.A.Z.P.S.S. T/m Utnoor, R/o. HNO.16-36,HANUMAN TEMPLE, LUXETTIPET, MANCHERIAL,TELANGANA.
NOTICE
WHEREAS the disputant Chit Fund Company, has instituted the above said dispute for recovery of money and the same is posted for your appearance in the said Court on the 21-01-2023 by 10:30 a.m. If you failed to attend the said Court on the said date, the matter will be heard and decided as Exparte.
// BY ORDER OF THIS COURT //
Foreman for the Disputant, Adilabad.

BEFORE THE HON'BLE DEPUTY REGISTRAR OF CHITS / ARBITRATOR, AT ADILABAD
ARB. No. 158 Of 2022
Between:-
M/s. Kapil Chits [Kakatiya] (Pvt) Ltd., Br. Adilabad.
.... Disputant
And
ROHIDAS RATHOD & Others
.... Opponents
To,
OP-2 Mr/Mrs. PRAKASH JADHAV, S/O SHETJI, aged about 37 years, Occ: Telugu Pandit Gr-2 Govt. A.H.S Yenda Utnoor, R/o. HNO 1-30, SHAMANAIKTHANDA, HASNAPUR, UTNOOR ADILABAD, TELANGANA.
OP-4 Mr/Mrs. KAILASH RATHOD, S/o MEGAJEE, aged about 41 years, Occ: L.F.L H.M. M.P.P.S Jainoor, R/o. HNO 2-25, LAKKARAM, UTNOOR, ADILABAD, TELANGANA.
NOTICE
WHEREAS the disputant Chit Fund Company, has instituted the above said dispute for recovery of money and the same is posted for your appearance in the said Court on the 21-01-2023 by 10:30 a.m. If you failed to attend the said Court on the said date, the matter will be heard and decided as Exparte.
// BY ORDER OF THIS COURT //
Foreman for the Disputant, Adilabad.

BEFORE THE HON'BLE DEPUTY REGISTRAR OF CHITS / ARBITRATOR, AT ADILABAD
ARB. No. 165 Of 2022
Between:-
M/s. Kapil Chits [Kakatiya] (Pvt) Ltd., Br. Adilabad.
.... Disputant
And
KADADARAPU GANGANNA & Others
.... Opponents
To,
OP-3 Mr/Mrs. Darla Kishtanna, S/o. Ramulu, aged about 37years, Occ: Pro. Shabarimala Agencies And Venkataramana Cotton Commission Agent Dist. Adilabad, R/o. H.No:1-111, Vill: Sailingi, Mdl: Talamadugu, Dist:Adilabad, Telangana.
OP-4 Mr/Mrs. Kommawar Ramesh, S/o. Baliram, Aged about 62years, Occ :LIC Agent, R/o. H.No. 4-1-205, Kumarpet, Adilabad, Dist: Adilabad, Telangana.
NOTICE
WHEREAS the disputant Chit Fund Company, has instituted the above said dispute for recovery of money and the same is posted for your appearance in the said Court on the 21-01-2023 by 10:30 a.m. If you failed to attend the said Court on the said date, the matter will be heard and decided as Exparte.
// BY ORDER OF THIS COURT //
Foreman for the Disputant, Adilabad.

BEFORE THE HON'BLE DEPUTY REGISTRAR OF CHITS / ARBITRATOR, AT ADILABAD
ARB. No. 166 Of 2022
Between:-
M/s. Kapil Chits [Kakatiya] (Pvt) Ltd., Br. Adilabad.
.... Disputant
And
SRINIVAS RANGINENI & Others
.... Opponents
To,
OP-1 Mr/Mrs. SRINIVAS RANGINENI, S/o. SURYA PRAKASH, aged about: 39years, Occ: Pro. Sri Vigneshwara Tent House & Sounds Bukthapur Dist. Adilabad., R/o. H.No. 1-2-13/27, Shanthinagar, Adilabad, Dist : Adilabad, TELANGANA
OP-4 Mr/Mrs. SUBHASH CHAVAN, S/o BALIRAM, aged about 49 years, Occ: SGT TWPS Salaiguda Mdl. Utnoor Dist. Adilabad., R/o. H.No. 2-79, Vill. Lakkaram, Mdl. Utnoor, Dist. Adilabad, TELANGANA.
OP-5 Mr/Mrs. MADHU NALMAS, S/o NARAYANA, aged about 34 years, Occ: Pro. Shiva Sai Road Lines Transport Dist. Adilabad., R/o. H.No. 1-2-13/27, Shanthinagar, Adilabad, Dist. Adilabad, TELANGANA.
NOTICE
WHEREAS the disputant Chit Fund Company, has instituted the above said dispute for recovery of money and the same is posted for your appearance in the said Court on the 21-01-2023 by 10:30 a.m. If you failed to attend the said Court on the said date, the matter will be heard and decided as Exparte.
// BY ORDER OF THIS COURT //
Foreman for the Disputant, Adilabad.

BEFORE THE HON'BLE DEPUTY REGISTRAR OF CHITS / ARBITRATOR, AT ADILABAD
ARB. No. 161 Of 2022
Between:-
M/s. Kapil Chits [Kakatiya] (Pvt) Ltd., Br. Adilabad-I.
.... Disputant
And
PRAVEEN KUMAR BERIGEDI, & Others
.... Opponents
To,
OP-1 Mr/Mrs. PRAVEEN KUMAR BERIGEDI, S/o. Dubbanna, aged about: 33years, Occ: M.S. Co-Ordinator M.R.C Adilabad, R/o. 8-26, FAKEERGUTTA, UTNOOR, ADILABAD,TELANGANA.
OP-5 Mr/Mrs. UTTAM JADAV, S/o SHANKER J, aged about 41 years, Occ: S.G.T. M.P.P.S Patha Heerapur Mdl. Utnoor, R/o. H.No , WADONI, UTNOOR, ADILABAD,TEANGANA.
NOTICE
WHEREAS the disputant Chit Fund Company, has instituted the above said dispute for recovery of money and the same is posted for your appearance in the said Court on the 21-01-2023 by 10:30 a.m. If you failed to attend the said Court on the said date, the matter will be heard and decided as Exparte.
// BY ORDER OF THIS COURT //
Foreman for the Disputant, Adilabad.

BEFORE THE HON'BLE DEPUTY REGISTRAR OF CHITS / ARBITRATOR, AT ADILABAD
ARB. No. 167 Of 2022
Between:-
M/s. Kapil Chits [Kakatiya] (Pvt) Ltd., Br. Adilabad.
.... Disputant
And
FAROOQ AHMED KHAN & Others
.... Opponents
To,
OP-5 Mr/Mrs. NARSIMULU GATLA, S/o. LINGANNA, aged about 49 years, Occ: Superindent Dist.Agriculture Office Nirmal, R/o. H.No 7-3-54/E, Bhagyanagar, Nirmal, Dist: Nirmal,TELANGANA.
NOTICE
WHEREAS the disputant Chit Fund Company, has instituted the above said dispute for recovery of money and the same is posted for your appearance in the said Court on the 21-01-2023 by 10:30 a.m. If you failed to attend the said Court on the said date, the matter will be heard and decided as Exparte.
// BY ORDER OF THIS COURT //
Foreman for the Disputant, Adilabad.

BEFORE THE HON'BLE DEPUTY REGISTRAR OF CHITS / ARBITRATOR, AT ADILABAD
ARB. No. 164 Of 2022
Between:-
M/s. Kapil Chits [Kakatiya] (Pvt) Ltd., Br. Adilabad.
.... Disputant
And
SATISH CHANDRA BADWELU & Others
.... Opponents
To,
OP-3 Mr/Mrs. SARDAR SHAIK, S/o HYDER, aged about 55 years, Occ: Office Subordinate Pre-Examination Center Utnoor Dist. Adilabad., R/o. H.No. 7-93, Momeenpura, Vill & Mdl. Utnoor, Dist. Adilabad , TELANGANA.
OP-5 Mr/Mrs. JAYRAM RATHOD, S/o BHAGAWAN DAS, aged about 41 years, Occ: Hindi Pandit Gr-II MPUPS Sangvi Mdl. Kerameri Dist : Komaram Bheem (Asifabad)., R/o. H.No. 2-159, Vill. Mahagaon, Mdl. Narnoor, Dist. Adilabad, TELANGANA.
NOTICE
WHEREAS the disputant Chit Fund Company, has instituted the above said dispute for recovery of money and the same is posted for your appearance in the said Court on the 21-01-2023 by 10:30 a.m. If you failed to attend the said Court on the said date, the matter will be heard and decided as Exparte.
// BY ORDER OF THIS COURT //
Foreman for the Disputant, Adilabad.

BEFORE THE HON'BLE DEPUTY REGISTRAR OF CHITS / ARBITRATOR, AT ADILABAD
ARB. No. 168 Of 2022
Between:-
M/s. Kapil Chits [Kakatiya] (Pvt) Ltd., Br. Adilabad.
.... Disputant
And
RAMESH MOSAM & Others
.... Opponents
To,
OP-1 Mr/Mrs. RAMESH MOSAM, S/o. DURGAIAH, aged about: 49years, Occ: Line Inspector - T S N P D C L Adilabad, R/o. H.No.7-7-44/56, Vidyanagar, Adilabad, Dist: Adilabad,TELANGANA
OP-3 Mr/Mrs. RAVINDER PULLURI, S/o. BAPU, aged about 49 years, Occ: Sr. Line Inspector – NPDCL Adilabad, R/o. H.No 9-58, Teachers Colony, Adilabad, Dist: Adilabad,TELANGANA.
OP-6 Mr/Mrs. RAMAKRISHNA JANGIRALA, S/o. BAPU, aged about 43 years, Occ: Line Man-DEE/OP/TSNPDCL Adilabad, R/o. H.No. 5-1-173, Vidyanagar, Adilabad, Dist: Adilabad,TELANGANA.
OP-7 Mr/Mrs. RAJESH GUNDETI, S/o. RAJALINGU, aged about 35 years, Occ: Line Man - TSNPDCL Adilabad, R/o. H.No A-ZONE Gandhi Nagar, Rama Krishnapur, Dist: Mancherial, .,TELANGANA.
NOTICE
WHEREAS the disputant Chit Fund Company, has instituted the above said dispute for recovery of money and the same is posted for your appearance in the said Court on the 21-01-2023 by 10:30 a.m. If you failed to attend the said Court on the said date, the matter will be heard and decided as Exparte.
// BY ORDER OF THIS COURT //
Foreman for the Disputant, Adilabad-I.

నష్టపోయిన రైతులందరికీ పరిహారం చెల్లించాలి

నవతెలంగాణ-ఉట్నూర్

గతేడాదిలో కురిసిన భారీ వర్షాల కారణంగా నష్టపోయిన గిరిజన రైతులకు వెంటనే నష్టపరిహారం చెల్లించాలని కన్నాపూర్ గ్రామస్తులు రాము, చిత్రు, దుందేరావ్ అన్నారు. ఈ మేరకు బుధవారం ఐటీడీఏ ఏవో రాంబాబుని కలిసి విన్నవించారు. ఈ సందర్భంగా రైతులు మాట్లాడుతూ గత ఏడాదిలో భారీ వర్షాల నేపథ్యంలో సాగు చేసిన పంటలు పూర్తిగా నష్టపోయమన్నారు. నష్టపోయిన రైతులకు నష్టపరిహారం చెల్లించాలని రైతు స్వరాజ్య వేదిక ఆధ్వర్యంలో హైకోర్టులో పిటిషన్ దాఖలు చేశామని తెలిపారు. వాదనలు విన్న ధర్మాసనం నష్టపోయిన రైతులకు అనుకూలంగా తీర్పు వెలువరించిందని అధికారులు దృష్టికి తీసుకెళ్లారు. గ్రామంలో నష్టపోయిన రైతుల భూములన్నింటిని సర్వే చేసి నష్టపరిహారం చెల్లించాలని కోరారు. వినతిపత్రాన్ని అందించిన వారిలో కన్నాపూర్ గ్రామ రైతులు పాల్గొన్నారు.

అనుదినం జనస్వరం

www.navatelangana.com

నవతెలంగాణ

సమగ్ర తెలుగు దినపత్రిక

ఆదిలాబాద్, నిర్మల్, మంచిర్యాల

కుమురం భీం-ఆసిఫాబాద్

4

గురువారం 05 జనవరి 2023

కొలాం ఆశ్రమ పాఠశాలలో సైన్స్ ఎగ్జిబిషన్

నవతెలంగాణ-ఆదిలాబాద్ టౌన్

ఆదిలాబాద్ పట్టణంలోని కొలాం ఆశ్రమ పాఠశాలలో ట్రైబల్ వెల్ఫేర్ ఆధ్వర్యంలో ఆదిలాబాద్ డివిజన్ స్థాయి సైన్స్ ఎగ్జిబిషన్‌ను నిర్వహించారు. ఈ కార్యక్రమానికి డీఈవో ప్రణీత ముఖ్య అతిథిగా హాజరై ప్రదర్శనను ప్రారంభించారు. విద్యార్థులు తయారు చేసిన ప్రదర్శనలను చూసి వాటి పని తీరును అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా చిన్నారులు చేసిన నృత్యాలు ఆకట్టుకున్నాయి. ఈ కార్యక్రమంలో గిరిజన క్రీడాలాభివద్ధి అధికారి పార్థసారథి, సెక్టోరియల్ అధికారి కంటె నర్సయ్య, ఏటీవో నిహారిక, ప్రిన్సిపల్ నారాయణరావ్ పాల్గొన్నారు.



కృత్యాధార బోధనతో విద్యార్థులకు దోహదం

- జిల్లా విద్యాశాఖాధికారి ప్రణీత



నవతెలంగాణ-ఆదిలాబాద్‌టౌన్

విద్యార్థులకు అర్థమయ్యే విధంగా కృత్యాధార బోధనలు దోహదం చేస్తాయని డీఈవో ప్రణీత అన్నారు. బుధవారం పట్టణంలోని లిటిల్ ఫ్లవర్ పాఠశాలలో ఏర్పాటుచేసిన టీఎల్ఎం మేళాకు డీఈఓ ముఖ్య అతిథిగా హాజరయ్యారు. పాఠశాలల వారీగా ఉపాధ్యాయులు తయారు చేసిన కృత్యాధార అంశాలతో పాటు వాటి ద్వారా బోధించే విధానాలను డీఈవో అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా డీఈవో మాట్లాడుతూ విద్యార్థుల్లో కనీస అభ్యసన సామర్థ్యాలు పెంచేలా ప్రభుత్వం తొలిమెట్టు కార్యక్రమం నిర్వహిస్తుందన్నారు. గతంలో నిర్వహించిన సర్వేలో ఆదిలాబాద్ అభ్యసనంలో వెనకబడిందని, ఉపాధ్యాయులు తరగతిలో మరింత నాణ్యమైన బోధనలు చేయడంతో ఇటీవల జరిగిన సర్వేలో 29 శాతం వచ్చిందన్నారు. కృత్యాధార బోధనలతో అభ్యసన సామర్థ్యాలు విద్యార్థుల్లో మరింత పెరుగుతాయన్నారు. ప్రస్తుతం ఉన్న 29 శాతం కంటే 55 శాతం వచ్చేలా ఉపాధ్యాయులు కృషి చేయాలని సూచించారు. ప్రభుత్వం అందిస్తున్న సౌకర్యాలను సద్వినియోగం చేసుకుంటూ పాఠశాలల్లో విద్యార్థులకు అర్థమయ్యే విధంగా బోధనలు చేయాలన్నారు. కార్యక్రమంలో సెక్టోరియల్ అధికారులు కంటె నర్సయ్య, ఉదయశ్రీ, పాఠశాల యజమాన్యం పాల్గొన్నారు.

విద్యతోనే అభివృద్ధి సాధ్యం

- జిల్లా ఎస్పీ ఉదయ్ కుమార్ రెడ్డి
- 500మందికి దుప్పట్ల అందజేత



నవతెలంగాణ-ఉట్నూర్

జిల్లాలోని మారుమూల గ్రామాల్లో కొలాం గిరిజన ప్రజలు అభివృద్ధి చెందాలంటే విద్యనే అన్నింటికి మార్గమని జిల్లా ఎస్పీ ఉదయ్‌కుమార్ రెడ్డి అన్నారు. బుధవారం పోలీసులు మీ కోసం కార్యక్రమంలో భాగంగా ఉట్నూర్ పోలీసుల ఆధ్వర్యంలో గిరిజన కొలాం ప్రజలకు దుప్పట్ల పంపిణీ చేశారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా హాజరై మాట్లాడుతూ గతంలో పోలీసులు గిరిజన గ్రామాల్లోకి వెళుతుంటే గిరిజన ప్రజలు చూసి పారిపోయేవారని అన్నారు. అప్పటికీ, ఇప్పటికీ చాలా మార్పులు వచ్చాయని అన్నారు. గిరిజనులతో పాటుగా ప్రజలతో పోలీసులు మమేకం అయ్యేందుకు పోలీసులు మీ కోసం కార్యక్రమాన్ని చేపట్టి ప్రజలతో మమేకం అవుతూ ఇలాంటి కార్యక్రమాలను నిర్వహించడం జరుగుతుందన్నారు. ముఖ్యంగా జిల్లాలో కొలాం గిరిజన యువత పదవ, ఇంటర్ తరగుతులు చదవి ఆపివేస్తున్నారని అన్నారు. ఉన్నత చదువులు చదివేందుకు ముందుకు రావడం లేదన్నారు. కుటుంబాలు ఆర్థికంగా బలంగా ఉండాలంటే ముఖ్యంగా విద్య, వ్యవసాయం, స్వయం ఉపాధి రంగాల్లో రాణించాలన్నారు. ప్రస్తుత ప్రభుత్వం అన్ని వర్గాల ప్రజలకు ఉచితంగా కేజీ నుంచి పీజీ వరకు విద్యను అందించడం జరుగుతుందన్నారు. కొలాం ప్రజలు బాహ్య ప్రపంచానికి దూరంగా ఉన్నారని అందరికి బహ్య ప్రపంచం నుండి బయటకు రావాలన్నారు. యువత చేడు వ్యసనాలకు దూరంగా ఉండి కుటుంబ ఆర్థిక పరిస్థితులను అర్థం చేసుకుని జీవితంలో ఉన్నతమైన లక్ష్యం ఏర్పాటు చేసుకొని చదువుకోవాలని అన్నారు. నేటి ప్రపంచంలో ప్రతి విషయంలో పోటీ ఉందని దానికి అనుగుణంగా పోటీతత్వాన్ని అలవాటు చేసుకోవాలన్నారు. తల్లిదండ్రులు విద్యార్థులను చదువుకునేల ప్రోత్సహించాలని అన్నారు. నిరుద్యోగ యువతకు ఉద్యోగ అవకాశాలు కల్పించేందుకు ఐటీడీఏ నిరంతరంగా కృషి చేస్తుందని అన్నారు. అవకాశాలను అందిపుచ్చుకోవాలని యువతకు సూచించారు. పోలీసుల ఆధ్వర్యంలో పోలీస్ కానిస్టేబుల్ ప్రిలిమ్స్ ఉద్యోగానికి గతంలో ఉచితంగా శిక్షణ కార్యక్రమాలను చేపట్టామని అన్నారు. ప్రస్తుతం కానిస్టేబుల్ ప్రిలిమ్స్ ఉత్తీర్ణత సాధించిన వారు ఆదివాసీ యువత ఉంటే రెండు మూడు రోజుల్లో నాదృష్టికి తీసుకవస్తే వారికి వెంటనే ఉచిత శిక్షణ తరగతులను ఏర్పాటు చేసేందుకు తగు చర్యలు తీసుకుంటానని అన్నారు. అనంతరం కొలాం గిరిజన ప్రజలకు 500 మందికి దుప్పట్లను అందించారు. కార్యక్రమానికి ఎస్పీ రాకతో కొలాం గిరిజన నాయకులు ఎస్పీని శాలువతో సన్మానించారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ ఆత్రం రాహుల్, సీఐ సైదారావు, ఎస్సై భరత్ సుమన్, కొలాం సంఘం జిల్లా అధ్యక్షుడు శేషరావు, నాయకులు నాగేశ్, బాపురావు, గంగారాం, గ్రామస్తులు ఉన్నారు.

డా.బీఆర్ అంబేద్కర్‌పై అనుచిత వ్యాఖ్యలు చేసిన వారిపై చర్యలు తీసుకోవాలి



నవతెలంగాణ-ఉట్నూర్

భారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బీఆర్ అంబేద్కర్‌పై అనుచిత వ్యాఖ్యలు చేసిన వారిపై వెంటనే చర్యలు తీసుకోవాలని దళిత సంఘాల నాయకులు డిమాండ్ చేశారు. ఈ మేరకు బుధవారం స్థానిక ఎస్సై భరత్ సుమన్, సీఐ సైదారావులను వేరువేరుగా కలిసి వినతిపత్రాలు అందించారు. ఈ సందర్భంగా దళిత సంఘాల నాయకులు కాటం రమేష్, దాసండ్ల ప్రభాకర్, ప్రజ్ఞశీల్ మాట్లాడుతూ మండలంలోని శ్యాంపూర్ గ్రామానికి చెందిన ఓ వర్గ యువకుడు అంబేద్కర్‌పై అనుచిత వ్యాఖ్యలు చేస్తూ, వర్గాల మధ్య చిచ్చు పెట్టేలా సోషల్ మీడియాలో పోస్టులు చేశారని అన్నారు. ఈ పోస్టులను చూసిన దళిత సంఘాల నాయకులు ఆ యువకుడిపై చర్యలు తీసుకోవడంతో పాటు ప్రోత్సహించిన వారిపై కూడా చర్యలు తీసుకొని ఇలాంటి సంఘటనలు పునరావృతం కాకుండా తగు చర్యలు తీసుకోవాలని వారు డిమాండ్ చేశారు. లేని పక్షంలో దళిత సంఘాల ఆధ్వర్యంలో ఉద్యమాలు చేస్తామని పేర్కొన్నారు. అనంతరం పోలీసులు మాట్లాడుతూ అంబేద్కర్‌పై అనుచిత వ్యాఖ్యలు చేసి పోస్ట్ చేసిన యువకుడిని అరెస్టు చేయడంతో పాటు కేసు నమోదు చేశామని ఎలాంటి కార్యక్రమాలు కార్యక్రమాలు చేయొద్దని దళిత సంఘాల నాయకులకు పోలీసులు సూచించారు. అంతకుముందు శ్యాంపూర్ గ్రామంలో దళిత సంఘాల నాయకులు ధర్నా చేశారు. ఈ కార్యక్రమంలో దళిత సంఘాల నాయకులు పాల్గొన్నారు.

ఇంఛార్జి ఎంపీడీఓకు సన్మానం

నవతెలంగాణ- నార్నూర్

గాదిగూడ మండలంలో ఎంపీఓగా విధులు నిర్వహిస్తున్న డొంగ్రే సాయి ప్రసాద్‌ను ఇంఛార్జి ఎంపీడీఓగా బాధ్యతలు స్వీకరించడంతో మండల నాయకులు బుధవారం ఎంపీడీఓ కార్యాలయంలో శాలువాతో సన్మానించారు.ఈ కార్యక్రమంలో ఎంపీపీ చంద్రకళ రాజేశ్వర్, వైస్ఎంపిపి యోగేష్, ఎంపీటీసీ కిరణ్, డిగంబర్,దేవుజీ,బలిరాం ఉన్నారు.

పేకాట స్థావరాలపై దాడి

నవతెలంగాణ - లోకేశ్వరం

మండల కేంద్రంలోని బాగాపూర్ గ్రామ శివారులో పేకాట సావరాలపై దాడి చేసి ఆరుగురు నిందితులను పట్టుకొని రూ.3550 జప్తు చేసినట్లు ఎస్ఐ సాయికుమార్ తెలిపారు. ఇలాంటి చట్ట విరుద్ధమైన చర్యలకు పాల్పడినట్లయితే వారికి శిక్ష తప్పదని, కఠిన చర్యలు తీసుకోబడుతాయని పేర్కొన్నారు.

ఆకట్టుకున్న టీఎల్ఎం మేళా

నవతెలంగాణ- బేల

తొలిమెట్టు కార్యక్రమంలో భాగంగా బుధవారం బేల ఉర్దూ పాఠశాలలో ఏర్పాటు చేసిన మండలస్థాయి టీఎల్ఎమ్ మేళా ఆకట్టుకుంది. మండలంలోని ఎంపీపీఎస్, ఎంపీయూపీఎస్ పాఠశాలలకు చెందిన ఉపాధ్యాయులు తయారుచేసిన బోధనభ్యాసన సామాగ్రి ఆకట్టుకుంది. పోటాపోటీగా టీఎల్ఎమ్‌ను ప్రదర్శించారు. ఈ కార్యక్రమంలో గ్రంథాలయ సంస్థ చైర్మన్ రావుత్ మనోహర్, టీఆర్ఎస్ నాయకులతో మేళాను తిలకించారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన కార్యక్రమంలో గ్రంథాలయ చైర్మన్ మాట్లాడుతూ చిన్నారుల్లో అభ్యాసన సామర్థ్యా లను మెరుగుపర్చడానికి టీఎల్ఎమ్ ఎంతో దోహదం చేస్తుందన్నారు. అనంతరం ఉత్తమ టీఎల్ఎమ్‌లను ప్రదర్శించిన ఉపాధ్యాయులను సన్మానించారు. ఈ కార్యక్రమంలో సెక్టోరియల్ అధికారి నర్సయ్య, మండల విద్యాధికారి గంగుల శ్రీనివాస్, బేల సర్పంచ్ ఇంద్రశేఖర్, మండల బిఆర్ఎస్ నాయకులు గంభీర్ రాక్రె, సతీష్ పవార్, దేవన్న, సర్పంచ్ లు వాఢ్కర్ తేజ్ రావ్, ఖోడే విపిన్, చవాన్ సుధాకర్, ఆయా పాఠశాలల ఉపాధ్యాయులు, ఎంఈఓ కార్యాలయ సిబ్బంది పాల్గొన్నారు.

అధికారమే లక్ష్యంగా పనిచేయాలి



నవతెలంగాణ - సారంగాపూర్

తెలంగాణ రాష్ట్రంలో అధికారమే లక్ష్యంగా ప్రతి ఒక్కరు పనిచేయాలని బీజేపీ అసెంబ్లీ పాలక్ వెంకట్ రమణారెడ్డి అన్నారు. మండలంలోని అడెల్లి గ్రామంలో భారతీయ జనతా పార్టీ మండల కార్యవర్గ సమావేశం జరిగింది. ఈ సమావేశానికి ముఖ్య అతిథిగా ఆయన మాట్లాడారు. రాష్ట్ర ప్రభుత్వ వైఫల్యాలను ఎప్పటికప్పుడు ఎండగట్టాలని బూత్ స్థాయి కార్యకర్తలకు దిశా నిర్దేశం చేశారు. ప్రభుత్వ పథకాలను ప్రతి ఇంటికి చేరే విధంగా చేయాలని కోరారు. ప్రతి గ్రామంలో బూత్‌ని పటిష్ఠం చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో మండలాధ్యక్షులు కరిపే విలాస్, పార్లమెంట్ కన్వీనర్ అయ్యన్న గారి భూమయ్య, జిల్లా ప్రధాన కార్యదర్శి మెడిసిమ్మ రాజు,మండల ఇన్చార్జి దళిత మోర్చ జిల్లా అధ్యక్షుడు రాచకొండ సాగర్, బిసి మోర్చా రాష్ట్ర అధికార ప్రతినిధి అమరవేణి నర్సాగౌడ్, అసెంబ్లీ కన్వీనర్ నాయుడు మురళి, రాష్ట్ర నాయకులు ఒడిసెల శ్రీనివాస్, జిల్లా నాయకులు డాక్టర్ మల్లికార్జున్ రెడ్డి, బీజేవైఎం స్టడీ సర్కిల్ రాష్ట్ర కన్వీనర్ కుమ్మరి వెంకటేష్, మండల ప్రధాన కార్యదర్శి తేజు నాయక్, నాయకులు తిరుమలచారి తదితరులు ఉన్నారు.

పంచాయతీ నిధుల మళ్లింపుపై చర్యలు తీసుకోవాలి

- మండల ఉపసర్పంచుల సంఘం డిమాండ్



నవతెలంగాణ- గుడిహత్నూర్

నిధులు లేక అభివృద్ధి కుంటుపడుతున్న తరుణంలో వచ్చిన నిధులను తమ ప్రమేయం లేకుండా మళ్లింపుపై చర్యలు తీసుకోవాలని గుడిహత్నూర్ మండల ఉపసర్పంచ్ ల సంఘం అధ్యక్షుడు మటపతి గజనంద్ డిమాండ్ చేశారు. 15వ ఫైనాన్స్ నిధులకు ప్రభుత్వం దొడ్డిదారిన లాక్కోవడం సమంజసం కాదన్నారు. నిధుల మళ్ళింపుపై బుధవారం ఎంపీడీఓ సునీతకు మండల ఉప సర్పంచుల సంఘం ఆధ్వర్యంలో వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ తమకు అధికారికంగా ఇచ్చిన డోంగల్‌ను తమకు ఇవ్వాలని ఈ సందర్భంగా వారు ఎంపీడీఓని కోరారు. తమకు సమాచారం ఇవ్వకుండానే చెక్కులను వినియోగించుకోవడం జరిగిందని ఈ విషయమై ప్రశ్నిస్తే ఉన్నత అధికారుల ఆదేశం అంటున్నారని వాపోయారు. ఇప్పటికే సరిగ్గా పంచాయతీ నిధులు రాక ఉమ్మడి జిల్లాలో ఉపసర్పంచ్‌లు ఆత్మహత్య చేసుకున్న సంఘటనలు ఉన్నాయని తెలిపారు. ఈ పరిస్థితిలో ఇలా నిధుల దుర్వినియోగం జరగడం సరికాదని అన్నారు. ఇప్పటికైన ప్రభుత్వం స్పందించి నిధులు విడుదల చేయాలన్నారు. లేనిపక్షంలో ఆందోళన చేస్తామని హెచ్చరించారు.

ప్రజాస్వామ్యంలో పత్రికలు ముఖ్య భూమిక



నవతెలంగాణ- సారంగాపూర్

సారంగాపూర్ మండలంలోని జామ్ గ్రామంలో బుధవారం నవ తెలంగాణ దిన పత్రిక 2023 సంవత్సర నూతన క్యాలెండర్‌ను బుధవారం పారిశ్రామిక వేత్త అల్లోల మురళీధర్ రెడ్డి ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడారు. సమాజంలో ఉన్న మంచిచెడులను ఎప్పటికప్పుడు ప్రజలకు తెలియడానికి పత్రికలు ప్రధాన పాత్ర వహిస్తాయన్నారు. ఒక వర్గానికి మాత్రమే అనుకూలంగా ఉండేలా పత్రికలు పని చేయకూడదని అన్నారు. ఎంపీపీ మహిపాల్‌రెడ్డి, ఏఎంసీ చైర్మెన్ ఆశ్రిత శ్రీనివాస్‌రెడ్డి, బీఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు మాధవరావు మాట్లాడుతూ సమాజంలో ఉన్న లోటుపాట్లను ప్రజలకు తెలియజేయడానికి పత్రికలు ఉపయోగపడతాయన్నారు. ఈ కార్యక్రమంలో ఏఎంసీ మాజీ వైస్ చైర్మన్ రాంరెడ్డి, ఆత్మ డైరెక్టర్ భోజన్న, ఏఎంసీ డైరెక్టర్ రమేష్, సర్పంచులు పవర్ రాజు, లక్ష్మణ్,ఎంపీటీసీ రాజు,వనిత చంద్రశేఖర్, మాజీ ఎంపీటీసీ భోజన్న, నాయకులు నారాయణ, దినేష్, ప్రకాష్, రాజేందర్ పాల్గొన్నారు.

NOTICE TO RESPONDENT NO.2
IN THE COURT OF THE JUDGE FAMILY COURT CUM-III ADDL. DISTRICT AND SESSIONS JUDGE:: AT ADILABAD.
M.V.O.P.NO.14 OF 2022

Between:-
Mohammad Shabbir ...Petitioner
// AND //
Earpenwar Santhosh Rao and others ...Respondents

To
Wasim Sultana Sheikh W/o. Abdul Rajjak Age: Major Occ: Owner of Crime vehicle Car bearing No.MH05AJ-8142, R/o. H.No.3-8-49, Near Bilal Masjid, Panjesha, Adilabad, Dist; Adilabad.
(Respondent No.2)

Take notice, that the petitioners herein filed the above O.P. against of you for claiming compensation under M.V Act. notice was sent to your address several times but it was returned un-served and now the above case is posted on **05.01.2023** for your appearance.

Hence you are hereby directed to appear before this Court **on 05.01.2023 at about 10:30 A.M.** in persons or through Advocate duly instructed to answer all material questions, otherwise the matter will be heard and decided exparte.

//BY ORDER OF THE COURT//
Place: Adilabad
Abdul Kaleem
Advocate, Adilabad

CHANGE OF NAME

I, ifteqarunnisa M/o Nusrath Jahan R/o H. No.2-3-66/c, Shaik Sahabpet, Nirmal. is Here by Change my Name as ' IFTEQAR BEGUM' Holding passport No L 4090178 issued at Hyderabad, Hence Declared.

BEFORE THE HON'BLE DEPUTY REGISTRAR OF CHITS / ARBITRATOR, AT ADILABAD
ARB. No. 170 Of 2022

Between:-
M/s. Kapil Chits [Kakatiya] (Pvt) Ltd., Br. Adilabad. .... Disputant
And
NAGULA VENKATESH & Others .... Opponents

To,
OP-2 Mr/Mrs. Yeshwanth Rao Madavi, S/O Davu M, Aged About 48 Years, Occ: Salesman GPCMS Ltd Adilabad, R/O. H,No:5-94,Ghumnur, Sirpur-U, Adilabad,Telangana.
OP-3 Mr/Mrs. Mahender Tokala, S/O Pochanna T, Aged About 40 Years, Occ: Kamati GOVT AHS(G)SWARNA, R/O. H,No:2-4-404 Kolipur, Near Hanuman Mandir, Adilabad, Telangana.
OP-4 Mr/Mrs. Mahender Jetangula, S/O Narayana J, Aged About 34 Years, Occ: Police Constable Adilabad,R/O. H,No:3-145, Gimma (K), Jainath, Adilabad, Telangana.
OP-5 Mr/Mrs. Rajamani Nagula, W/O Ushanna N, Aged About 67 Years, Occ: Attender, Shishu Mandir Tirupelly, R/O. H,No:17-542, Krk Colony, Adilabad, Adilabad, Telangana.
OP-6 Mr/Mrs. Narender Arrolla, S/O Raja Reddy A, Aged About 27 Years, Occ: ., R/O. H,No:1-2-350/3,Shanthinagar, Adilabad, Dist : Adilabad, Telangana.

NOTICE

WHEREAS the disputant Chit Fund Company, has instituted the above said dispute for recovery of money and the same is posted for your appearance in the said Court on the 21-01-2023 by 10:30 a.m. If you failed to attend the said Court on the said date, the matter will be heard and decided as Exparte.

// BY ORDER OF THIS COURT //

BEFORE THE HON'BLE DEPUTY REGISTRAR OF CHITS / ARBITRATOR, AT ADILABAD
ARB. No. 171 Of 2022

Between:-
M/s. Kapil Chits [Kakatiya] (Pvt) Ltd., Br. Adilabad. .... Disputant
And
RAMESH MOSAM & Others .... Opponents

To,
OP-1 Mr/Mrs. RAMESH MOSAM, S/o. DURGAIAH, aged about: 49years, Occ: Line Inspector - DEE/OP T S N P D C L Adilabad, R/o. H.No.7-7-44/56, Vidyanagar, Adilabad, Dist: Adilabad, TELANGANA.
OP-2 Mr/Mrs. RAVINDAR SINDE, S/o.MARUTHI, aged about 29 years, Occ: Jr.Line Man - AEE/ OP NPDCL Jainath, R/o. H.No. 13-227, Kailas Nagar, Adilabad, Dist: Adilabad, TELANGANA.
OP-3 Mr/Mrs. RAJESH GUNDETI, S/o. RAJALINGU, aged about 35 years, Occ: Line Man - AEE/ OP NPDCL Talamadugu, R/o. H.No. 48-127, Ramakrishnapur, Dist: Mancherial, TELANGANA.
OP-4 Mr/Mrs. SRINIVAS THOGARI, S/o MOHAN, aged about 38 years, Occ: Line Man -AEE/ OP NPDCL Boraj Adilabad, R/o. H.No. 1-166, Vill: Timmapur, Mdl: Mandamarri, Dist: Mancherial,TELANGANA.

NOTICE

WHEREAS the disputant Chit Fund Company, has instituted the above said dispute for recovery of money and the same is posted for your appearance in the said Court on the 21-01-2023 by 10:30 a.m. If you failed to attend the said Court on the said date, the matter will be heard and decided as Exparte.

// BY ORDER OF THIS COURT //
Foreman for the Disputant, Adilabad.

BEFORE THE HON'BLE DEPUTY REGISTRAR OF CHITS / ARBITRATOR, AT ADILABAD
ARB. No. 175 Of 2022

Between:-
M/s. Kapil Chits [Kakatiya] (Pvt) Ltd., Br. Adilabad-II. .... Disputant
And
UDAL SINGH MATTA & Others .... Opponents

To,
OP-2 Mr/Mrs. NANAK SINGH KATAKWAL, S/o. ANANTHRAM, aged about 36 years, Occ: Police Constable-2508 Ar Adilabad, R/o. H.No.1-44, Vill: Kistapur, Mdl: Neradigonda, Dist: Adilabad, TELANGANA.
OP-3 Mr/Mrs. VENU GOPAL ALMALA, S/o. BHUMANNA, aged about 33 years, Occ: Police Constable-533 Ar Adilabad, R/o. H.No.4-113, New Colony, Mdl : Neradigonda, Dist : Adilabad, TELANGANA.
OP-4 Mr/Mrs. RAMESH DURGAM, S/o. DURGAIAH, aged about 32 years, Occ: Police Constable-923 Ar Adilabad, R/o. H.No. 1-86, Vill: Umri, Mdl: Utnoor, Dist: Adilabad, TELANGANA.
OP-5 Mr/Mrs. DEVENDER KADI, S/o. LAXMAN, aged about 53 years, Occ: A D C Technician - TS RTC Adilabad Depot, R/o. H.No. 4-4-24/2/307/5/7/B, Sanjay Nagar, Adilabad, Dist: Adilabad, TELANGANA.
OP-6 Mr/Mrs. VENKAT MUNDE, S/o. RAMJI, aged about 33 years, Occ: Police Constable- 2412 Ar Adilabad, R/o. H.No.2-99, Vill: Narsapur, Mdl: Echoda, Dist: Adilabad, TELANGANA.

NOTICE

WHEREAS the disputant Chit Fund Company, has instituted the above said dispute for recovery of money and the same is posted for your appearance in the said Court on the 21-01-2023 by 10:30 a.m. If you failed to attend the said Court on the said date, the matter will be heard and decided as Exparte.

// BY ORDER OF THIS COURT //

BEFORE THE HON'BLE DEPUTY REGISTRAR OF CHITS / ARBITRATOR, AT ADILABAD
ARB. No. 176 Of 2022

Between:-
M/s. Kapil Chits [Kakatiya] (Pvt) Ltd., Br. Adilabad-II. .... Disputant
And
NITHIN KUMAR GOSKULA & Others .... Opponents

To,
OP-2 Mr/Mrs. BHOJA REDDY NIMMALA, S/o. POTHA REDDY, aged about 37 years, Occ: School Asst G.A.H.S Raiguda Ichoda, R/o.2-73/3, Pipri, Bazarhathnoor, Adilabad, TELANGANA.
OP-3 Mr/Mrs. ANANTH PRASHANTH KURLIWAR, S/o. PRABHAKAR, aged about 40 years, Occ: Panchayath Secretary, Jawath, R/o.4-3-299/1, Dwarakanagar, Adilabad, TELANGANA.

NOTICE

WHEREAS the disputant Chit Fund Company, has instituted the above said dispute for recovery of money and the same is posted for your appearance in the said Court on the 21-01-2023 by 10:30 a.m. If you failed to attend the said Court on the said date, the matter will be heard and decided as Exparte.

// BY ORDER OF THIS COURT //
Foreman for the Disputant, Adilabad-II.

NOTICE TO RESPONDENT NO.2
IN THE COURT OF THE JUDGE FAMILY COURT CUM- III ADDL. DISTRICT AND SESSIONS JUDGE:: AT ADILABAD.
M.V.O.P.NO.13 OF 2022

Between:-
Zaheera Bee ...Petitioner
// AND //
Earpenwar Santhosh Rao and others ...Respondents

To
Wasim Sultana Sheikh W/o. Abdul Rajjak Age: Major Occ: Owner of Crime vehicle Car bearing No.MH05AJ-8142, R/o. H.No.3-8-49, Near Bilal Masjid, Panjesha, Adilabad, Dist; Adilabad.
(Respondent No.2)

Take notice, that the petitioners herein filed the above O.P. against of you for claiming compensation under M.V Act. notice was sent to your address several times but it was returned un-served and now the above case is posted on **05.01.2023** for your appearance.

Hence you are hereby directed to appear before this Court **on 05.01.2023 at about 10:30 A.M.** in persons or through Advocate duly instructed to answer all material questions, otherwise the matter will be heard and decided exparte.

//BY ORDER OF THE COURT//
Place: Adilabad
Abdul Kaleem
Advocate, Adilabad

BEFORE THE HON'BLE DEPUTY REGISTRAR OF CHITS / ARBITRATOR, AT ADILABAD
ARB. No. 179 Of 2022

Between:-
M/s. Kapil Chits [Kakatiya] (Pvt) Ltd., Br. Adilabad. .... Disputant
And
SANTHOSH NAITHAM & Others .... Opponents

To,
OP-1 Mr/Mrs. SANTOSH NAITHAM, S/o. DEV RAO, aged about: 41years, Occ: Contract Employee at Dist Veterinary & Animal Husbandry Office Adilabad, R/o. H.No.7-7-14/7/1, Bhukthapur, Adilabad, Dist. Adilabad, TELANGANA
OP-2 Mr/Mrs. PANDURANG GEDAM, S/o. WAGHOO, aged about 58 years, Occ: Sr. Tech(Mech)South Central Railway Mancherial, R/o. H.No.3-5-231, Vill. Tatiguda, Mdl. Adilabad, Dist. Adilabad, TELANGANA.
OP-3 Mr/Mrs. SIKINDER RATHOD, S/o. RAGHAVULU, aged about 37 years, Occ: Attender Primary Veterinary Center Tmasi Dist: Adilabad., R/o. H.No.2-170, Vill. & Mdl. Lingapur,Asifabad, Dist: Komaram Bheem (Asifabad), TELANGANA.

NOTICE

WHEREAS the disputant Chit Fund Company, has instituted the above said dispute for recovery of money and the same is posted for your appearance in the said Court on the 21-01-2023 by 10:30 a.m. If you failed to attend the said Court on the said date, the matter will be heard and decided as Exparte.

// BY ORDER OF THIS COURT //

BEFORE THE HON'BLE DEPUTY REGISTRAR OF CHITS / ARBITRATOR, AT ADILABAD
ARB. No. 181 Of 2022

Between:-
M/s. Kapil Chits [Kakatiya] (Pvt) Ltd., Br. Adilabad. .... Disputant
And
PHULARI MANJUSHA & Others .... Opponents

To,
OP-1 Mr/Mrs. MANJUSHA PHULARI, S/o. RANGANATH RAO, aged about: 47years, Occ: L.P. (Hindi)-ZPSS, Goyagaon-Mdl: Kerameri, R/o. H NO.63/C, Old Housing Board Colony, Adilabad,TELANGANA.
OP-6 Mr/Mrs. MANOJ KUMAR CHOWDARI, S/o. SHANKAR, aged about 51 years, Occ: Private Employee, Book Center,Adilabad, R/o. HNO. 63/C, Old Housing Board Colony, Adilabad, TELANGANA.

NOTICE

WHEREAS the disputant Chit Fund Company, has instituted the above said dispute for recovery of money and the same is posted for your appearance in the said Court on the 21-01-2023 by 10:30 a.m. If you failed to attend the said Court on the said date, the matter will be heard and decided as Exparte.

// BY ORDER OF THIS COURT //
Foreman for the Disputant, Adilabad.

BEFORE THE HON'BLE DEPUTY REGISTRAR OF CHITS / ARBITRATOR, AT ADILABAD
ARB. No. 184 Of 2022

Between:-
M/s. Kapil Chits [Kakatiya] (Pvt) Ltd., Br. Adilabad .... Disputant
And
RAMESH DAIVADNE, & Others .... Opponents

To,
OP-3 Mr. BHEEM RAO SARPE, S/o. REVAJI, aged about 51 years, Occ: Conductor, T.S.R.T.C Adilabad Depot, R/o. H.No 3-226, Tailors Colony, Adilabad, Dist: Adilabad, TELANGANA.

NOTICE

WHEREAS the disputant Chit Fund Company, has instituted the above said dispute for recovery of money and the same is posted for your appearance in the said Court on the 21-01-2023 by 10:30 a.m. If you failed to attend the said Court on the said date, the matter will be heard and decided as Exparte.

// BY ORDER OF THIS COURT //
Foreman for the Disputant, Adilabad.

BEFORE THE HON'BLE DEPUTY REGISTRAR OF CHITS / ARBITRATOR, AT ADILABAD
ARB. No. 186 Of 2022

Between:-
M/s. Kapil Chits [Kakatiya] (Pvt) Ltd., Br. Adilabad. .... Disputant
And
LAXMI SINGARI, & Others .... Opponents

To,
OP-2 Mr. KRISHNA KUMAR DASARI, s/o BHUMANNA D, aged about 34 years, Occ: S.G.T Govt.U.P.S. Khanapur., R/o. H,NO:2-80, Laxmipur, Jainath, Adilabad, TELANGANA

NOTICE

WHEREAS the disputant Chit Fund Company, has instituted the above said dispute for recovery of money and the same is posted for your appearance in the said Court on the 21-01-2023 by 10:30 a.m. If you failed to attend the said Court on the said date, the matter will be heard and decided as Exparte.

// BY ORDER OF THIS COURT //
Foreman for the Disputant, Adilabad.

గాలిపటాలకు మాంజా విక్రయిస్తే కేసులు నమోదు

- దుకాణాలను తనిఖీ చేసిన పోలీసులు

నవతెలంగాణ- మంచిర్యాల

గాలిపటాల కోసం నిషేధిత మాంజా దారాన్ని విక్రయించే వారిపై కేసు నమోదు చేసి చర్యలు తీసుకుంటామని ఇన్స్పెక్టర్ నారాయణ నాయక్ తెలిపారు. బుధవార జిల్లా కేంద్రంలోని గాలిపటాలు విక్రయించే దుకాణాలపై ఆకస్మిక తనిఖీలు నిర్వహించారు. ఉన్నతాధికారుల ఆదేశాల మేరకు పట్టణంలోని పతంగులు, దానికి సంబంధించిన దారాలు అమ్మే దుకాణాలపై ఆకస్మిక తనిఖీలు చేపట్టారు. ఈ సందర్భంగా సిఐ మాట్లాడుతూ గాలిపటాల తయారీదారులు, అమ్మకందారులతో పాటు పిల్లలు, యువకులు గాలిపటాలు ఎగురవేయడానికి మాంజాను ఉపయోగించవద్దని హెచ్చరించారు. తమ పిల్లలు మాంజా వాడకుండా ఆపాలని తల్లిదండ్రులను కోరుతూ, విక్రయిస్తున్న తెలిస్తే సంబంధిత వ్యక్తులపై కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు.

లారీ ఢీకొని ఒకరి మృతి, మరొకరి గాయాలు

నవతెలంగాణ-నస్పూర్

లారీ ఢీకొని ద్విచక్ర వాహన దారుడు ఒకరు మతి చెందగా మరొకరికి గాయాలైనట్టు శ్రీరాంపూర్ ఎస్సై మానస తెలిపారు. ఆమె తెలిపిన వివరాల ప్రకారం.. మంచిర్యాల జిల్లా వేమనపల్లి మండలం ముల్కలపేటకు చెందిన సాజన్(20) మంచిర్యాలలో ఆటోమొబైల్ షాప్‌లో పనిచేస్తున్నాడు. పని నిమిత్తం సిద్దిపేటకు వెళ్లి వస్తుండగా అదే సమయంలో కొల్లూరు నుంచి ఇసుక లోడుతో అదిలాబాదుకు వెళ్తున్న లారీ శ్రీరాంపూర్ ఏరియా బస్టాండ్ సమీపంలో ద్విచక్ర వాహనాన్ని వెనుక నుంచి ఢీకొట్టింది. ప్రమాదానికి గురైన సాజన్, సయేంధర్‌ని మంచిర్యాల ప్రభుత్వ ఆసుపత్రికి తరలించగా, సాజన్‌కి తీవ్ర గాయాలు కావడంతో మెరుగైన చికిత్స నిమిత్తం కరీంనగర్‌కు తీసుకు వెళ్తుండగా మార్గమధ్యలో మృతి చెందాడని పేర్కొన్నారు. మృతిని భార్య ప్రవంతి ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసినట్టు ఎస్సై తెలిపారు.

త్వరగా క్రీడా ప్రాంగణాలు పూర్తి చేయాలి

- ఆసిఫాబాద్ కలెక్టర్ రాహుల్ రాజ్

నవతెలంగాణ-ఆసిఫాబాద్



గ్రామస్థాయి నుంచి క్రీడా రంగాన్ని అభివృద్ధి చేసే ఉద్దేశంతో ప్రభుత్వం చేపట్టిన తెలంగాణ క్రీడా ప్రాంగణాల ఏర్పాట్లు జిల్లాకు కేటాయించిన లక్ష్యాలను త్వరితగతిన పూర్తి చేసే విధంగా సంబంధిత శాఖల అధికారులు కృషి చేయాలని ఆసిఫాబాద్ కలెక్టర్ రాహుల్ రాజ్ అన్నారు. బుధవారం కలెక్టరేట్ సమావేశ మందిరంలో అదనపు కలెక్టర్ రాజేశం, చాహత్ బాజ్ పాయిలతో కలిసి ఎంపీడీఓలు, పంచాయతీ అధికారులతో తెలంగాణ క్రీడా ప్రాంగణాలు, బృహత్ పల్లె ప్రకృతి వనాలపై సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ క్రీడారంగా అభివృద్ధి దిశగా అధికార యంత్రాంగం కృషి చేయాలన్నారు. జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకం కింద నిర్దేశించిన పనుల లక్ష్యాలను సాధించే విధంగా అధికారులు దృష్టి సారించాలని తెలిపారు. ప్రతి గ్రామ పంచాయతీకి స్పోర్ట్స్ కిట్ కొరకు ప్రభుత్వం రూ.25 వేలు కేటయించటం జరుగుతుందని, జిల్లాలో ప్రారంభం కానీ క్రీడా ప్రాంగణాల పనులను వెంటనే ప్రారంభించి పూర్తి చేసే విధంగా అధికారులు చర్యలు తీసుకోవాలని తెలిపారు. జిల్లాలో బహత్ పల్లె ప్రకతి వనాలు, పల్లె ప్రకృతి వనాల నిర్వహణ పకడ్బందీగా చేపట్టాలన్నారు. అవసరమైన స్థలాలను గుర్తించి నివేదిక అందించడంతో పాటు పనులు ప్రారంభించాలని సూచించారు. తహసీల్దార్లు, రెవెన్యూ అధికారులు, ఎంపీడీఓలు సమన్వయంతో పనులు పూర్తి చేయాలని, గ్రామపంచాయతీల పరిధిలో నాటేందుకు అవసరమైన మొక్కలను నర్సరీలలో పెంచాలని తెలిపారు. కార్యక్రమంలో జిల్లా గ్రామీణ అభివృద్ధి అధికారి సురేందర్, జిల్లా పంచాయతీ అధికారి రమేష్ పాల్గొన్నారు.

ఆదిలాబాద్ కలెక్టరేట్ :తెలంగాణ క్రీడా ప్రాంగణాలు, బృహత్ పల్లె ప్రకృతి వనాల ఏర్పాటు ఈ నెల 12లోగా గ్రౌండింగ్ కావాలని జిల్లా కలెక్టర్ సిక్తా పట్నాయక్ అన్నారు. బుధవారం కలెక్టరేట్ సమావేశ మందిరంలో స్థానిక సంస్థల అదనపు కలెక్టర్‌తో కలిసి ఎంపీడీఓలు, తహసీల్దార్లు, మండల పరిషత్ అధికారులు, ఎపీఓలతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ జిల్లాలో 1176 క్రీడా ప్రాంగణాలు, 85 బృహత్ పల్లె ప్రకృతి వనాలు ఏర్పాట్లు చేయాల్సిఉందని, ఇప్పటివరకు భూములు గుర్తించని ప్రాంతాలలో తహసీల్దార్లు, ఎంపీడీఓలు, సంయుక్తంగా గ్రామాలలో పరిశీలన చేసి రెండు రోజుల్లోగా భూములను గుర్తించాలని ఆదేశించారు. తెలంగాణ క్రీడా ప్రాంగణాల ఏర్పాటుతో పాటు బోర్డులను ఏర్పాటు చేయాలనీ అన్నారు. బృహత్ పల్లె ప్రకృతి వనాల భూములను చదును చేసి మొక్కలు నాటి సంరక్షించాలని అన్నారు. ధరణి పోర్టల్‌లో ఉన్న దరఖాస్తులను పరిశీలించి, ఈ నెల 12లోగా పరిష్కరించాలని అన్నారు. జనవరి 18 నుండి జూన్ 19 వరకు శని, ఆదివారాలు, పండుగలు మినహా వంద పనిదినాల రోజుల పాటు నిర్వహించనున్న కంటి వెలుగు కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని అన్నారు. జిల్లాలో గ్రామీణ ప్రాంతంలో 27, పట్టణ ప్రాంతంలో 6 మెడికల్ టీమ్‌లను ఏర్పాటు చేయడం జరుగుతుందని అన్నారు. పెద్దవారు కంటి సమస్యతో బాధ పడుతున్న వారు, ప్రతి ఒక్కరికి కంటి పరీక్షలు నిర్వహించడం జరుగుతుందని తెలిపారు. గ్రామ, పట్టణ స్థాయిలో కంటి వెలుగు కార్యక్రమంపై విస్తృత ప్రచారం నిర్వహించాలని అన్నారు. ఈ నెల 7న రాష్ట్ర దేవాదాయ, న్యాయ, అటవీ, పర్యావరణ శాఖ మంత్రి కంటి వెలుగు కార్యక్రమంపై అధికారులు, ప్రజాప్రతినిధులతో సమీక్ష సమావేశం నిర్వహించడం జరుగుతుందని తెలిపారు. మండల, గ్రామస్థాయిలలో అధికారులు, ప్రజాప్రతినిధులతో సమావేశాలు నిర్వహించి, కంటి వెలుగుపై అవగాహన కల్పించాలని అన్నారు. గ్రామస్థాయిలో ఏర్పాటు చేయనున్న మెడికల్ క్యాంపులో అవసరమైన షామియానా, తదితర ఏర్పాట్లు పంచాయతీ కార్యదర్శి ఏర్పాటు చేయాల్సి ఉంటుందని, వైద్యులకు అందుబాటులో ఉండాలని అన్నారు. ప్రతి క్యాంపులో ఐదు టేబుల్ ద్వారా కంటి పరీక్షలు నిర్వహించడం జరుగుతుందని అన్నారు. అవసరమైన వారికీ మందులు, రీడింగ్ అద్దాలు ఉచితంగా పంపిణీ చేయడం జరుగుతుందని తెలిపారు. పాయింట్ ఉన్న వారికీ రెండు వారాల్లోగా ఆయా కంపెనీల నుండి ప్రాథమిక ఆరోగ్య కేంద్రం ఆశాల ద్వారా పంపిణీ చేయడం జరుగుతుందని తెలిపారు. క్యాంపు వద్ద నిరంతర పారిశుధ్య కార్యక్రమాలు, తదితర ఏర్పాట్లు చేయాలనీ అన్నారు. కంటి వెలుగు కార్యక్రమ నిర్వహణకు అన్ని శాఖల అధికారులు, సిబ్బంది, కలిసి విజయవంతం చేయాలనీ అన్నారు. ఈ సమావేశంలో స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ రిజ్వాన్ బాషా షేక్, ట్రైనీ సహాయ కలెక్టర్ పి. శ్రీజ, ఆర్డీఓ రమేష్ రాథోడ్, జెడ్పీ సీఈఓ గణపతి, జిల్లా గ్రామీణాభివృద్ధి అధికారి కిషన్, అదనపు డీఆర్డిఓ రవీందర్ రాథోడ్, ఎంపీడీఓలు, తహసీల్దార్లు, మండల పరిషత్ అధికారులు, ఎపిఓలు పాల్గొన్నారు.



గిరిజన విద్యార్థులను అన్ని రంగాల్లో రాణించాలి

- జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ కనక యాదవరావు
- విద్యార్థిని, విద్యార్థులకు ప్రత్యేక బహుమతులు

నవతెలంగాణ-జైనూర్



గిరిజన ఆశ్రమ పాఠశాలలో చదువుతున్న విద్యార్థుల నైపుణ్యాన్ని వెలికితీయడంలో ఉపాధ్యాయుల పాత్ర ఎంతో కీలకమని జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ కనక యాదవరావు, జిల్లా డీటీడీఓ మణమ్మ అన్నారు. బుధవారం మండలకేంద్రంలోని బాలికల ఆశ్రమ పాఠశాలలో నిర్వహించి విద్యార్థుల సైన్స్‌ఫేర్ కార్యక్రమంలో ఐటీడీఏ, పీటీజీ, ఏపీఓ ఆత్రం భాస్కర్, సిర్పూర్(యు) జెడ్పీటీసీ కోవ అరుణ, జైనూర్ ఎంపీపీ కుమ్ర తిరుమల విశ్వనాథ్, వైస్ ఎంపీపీ చిర్లె లక్ష్మణ్‌తో పాటు పలువురు వక్తలు హాజరై విద్యార్థులు తయారుచేసిన వస్తువులను పరిశీలించి విద్యార్థులకు బహుమతులు అందజేశారు. ఈ సందర్భంగా ముందుగా జైనూర్ డివిజన్ పరిధిలోని జైనూర్, సిర్పూర్(యు), లింగాపూర్, కెరమెరి మండలాల్లోని సుమారు 17 ఆశ్రమ పాఠశాలల గిరిజన విద్యార్థిని, విద్యార్థులకు నిర్వహించిన సైన్స్‌ఫేర్ కార్యక్రమాన్ని పరిశీలించారు. ఈ సందర్భంగా వక్తలు మాట్లాడుతూ ఐటీడీఏ ద్వారా నిర్వహిస్తున్న గిరిజన విద్యార్థులకు అన్ని వసతులు కల్పిస్తున్నారని అన్నారు. ప్రతి ఏడాది విద్యార్థులకు విద్యపట్ల ప్రత్యేక చొరవ చూపించి వారిలో ఉన్న నైపుణ్యాన్ని వెలికితీయడంలో ప్రతి ఆశ్రమ పాఠశాల ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయ సిబ్బంది ఎంతగానో కృషి చేస్తున్నారన్నారు. గిరిజన విద్యార్థులకు తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం అన్ని వసతులు కల్పించి ఉన్నతస్థాయి విద్యనందించేందుకు ప్రత్యేక కృషి చేస్తుందన్నారు. ప్రతీ విద్యార్థి విద్యపై ప్రత్యేక శ్రద్ధ వహించి ఉన్నతస్థాయికి ఎదగాలని సూచించారు. అనంతరం సైన్స్‌ఫేర్ కార్యక్రమంలో విద్యార్థులు నిర్వహించిన ప్రతి సైన్స్, గణితశాస్త్రంపై అభినందించారు. అనంతరం గెలుపొందిన విద్యార్థులకు ప్రథమ, ద్వితీయ బహుమతులను అందజేశారు. అనంతరం నవతెలంగా నూతన క్యాలెండర్‌ను గ్రంథాలయ చైర్మన్ ఆవిష్కరించారు. కార్యక్రమంలో జైనూర్ ఏటీడీఓ పురుషోత్తం, ఎంఈఓ కుడిమెత సుధాకర్, ఎస్‌సీఆర్‌పీ ఉయిక శంకర్, కనక ధర్మారావు పాల్గొన్నారు.

పత్తికి మద్దతు ధర రూ.12 వేలు ఇవ్వాలి

నవతెలంగాణ-జన్నారం



క్వింటాల్ పత్తికి మద్దతు ధర రూ.12 వేలు ఇవ్వాలని తెలంగాణ రైతు సంఘం మంచిర్యాల జిల్లా ఉపాధ్యక్షుడు కొండగుర్ల లింగన్న డిమాండ్ చేశారు. బుధవారం మండల కేంద్రంలోని ప్రజా సంఘాల కార్యాలయంలో ఏర్పాటు చేసి సమావేశంలో ఆయన మాట్లాడారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గతవారం రోజుల్లో పత్తి కింటాల్ ధర రూ.7 వేలకు తగ్గిందని, దీంతో మధ్య దళారులు విపరీతంగా లాభాలు పొందుతున్నారని చెప్పారు . అంతర్జాతీయ మార్కెట్ ధరలను ఈసారి రూ.9800 కొనసాగుతున్నాయని చెప్పారు. అంతర్జాతీయ మార్కెట్లో ఒక క్యాండీ దూది ధర రూ.90వేలుగా ఉందన్నారు. మన వద్ద వ్యాపారులు మిలాఖత్ అయి ధరను రూ.7 వేలకు తగ్గించారని పేర్కొన్నారు. నాణ్యత ప్రమాణాలు పేరు చెప్పి రైతులను మోసగించే ప్రయత్నం చేస్తున్నారన్నారు. అధిక వర్షాల వల్ల, పత్తి రైతులు రాబడి తగ్గి పెట్టుబడులకు నష్టపోయారని చెప్పారు. ఇలాంటి స్థితిలో రైతులకు ధరలు తగ్గిస్తే అప్పుల పాలై ఆత్మహత్యలు మరింత పెరుగుతాయని, రైతాంగాన్ని ఆదుకోవాలని లేకపోతే రైతాంగాన్ని కదిలించి ఆందోళన చేస్తామని హెచ్చరించారు. సమావేశంలో దుర్గ ప్రసాద్ మండల అధ్యక్షులు శ్రీ రాజన్న, మండల నాయకులు దుర్గం బాపు పాల్గొన్నారు.

అంబులెన్స్ సౌకర్యం కల్పించాలి

- కలెక్టరేట్ ఎదుట యూత్ కాంగ్రెస్ ఆధ్వర్యంలో ధర్నా

నవతెలంగాణ-ఆదిలాబాద్‌టౌన్



అత్యవసర సమయంలో ఆదివాసీ గిరిజనులకు మెరుగైన వైద్యం కోసం ఇతర ప్రాంతాలకు తరలించేందుకు అంబులెన్స్ సౌకర్యం లేక ఇబ్బందులు పడుతున్నారని యూత్ కాంగ్రెస్ అసెంబ్లీ జనరల్ సెక్రెటరీ సామ రూపేష్ రెడ్డి అన్నారు. ఐటీడీఏ ద్వారా ఏర్పాటుచేసిన అంబులెన్స్ లను మరమ్మత్తులు చేయక మూడు నెలల నుంచి మూలనపడి ఉందన్నారు. వెంటనే అంబులెన్స్ సర్వీసును ప్రారంభించేలా అధికారులు చర్యలు తీసుకోవాలని కోరుతూ బుధవారం కలెక్టరేట్ ఎదుట ధర్నా నిర్వహించారు.అధికారులకు వ్యతిరేకంగా నినాదాలు చేశారు. ఆదివాసులు అధికంగా ఉండే ప్రాంతంలో అంబులెన్స్‌లు అందుబాటులో లేకపోవడంతో ఇతర ప్రాంతాలకు తరలించే సమయంలో ఆదివాసీలు గిరిజనులు ప్రాణాలు కోల్పోతున్నారని పేర్కొన్నారు.పాత అంబులెన్స్‌కు మరమ్మత్తులతో పాటు మరో రెండు అంబులెన్స్‌లను అందుబాటులో ఉంచాలని డిమాండ్ చేశారు.లేని పక్షంలో ఆందోళనలు ఉదృతం చేస్తామని స్పష్టం చేశారు.ఈ కార్యక్రమంలో యూత్ కాంగ్రెస్ వైస్ ప్రెసిడెంట్ నాహిద్,ఉప సర్పంచ్ మల్లయ్య,ఎస్టీ సెల్ బేల మండలం మాడవి చంద్రకాంత్,వెంకట్,యూత్ కాంగ్రెస్ నాయకులు బోక్రే శంకర్,కొడప వాగు,గణేష్,నాందేవ్,ఫయిమ్, గజానన్, రోషన్, లక్ష్మన్, సంతోష్, జగదీష్, భీంరావు ఉన్నారు.

సైబర్ క్రైమ్ నేరాలపై విద్యార్థులకు అవగాహన

నవతెలంగాణ-పెంచికల్‌పేట్

మండలకేంద్రంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో పెంచికల్‌పేట్ ఎస్ఐ విజయ్ ఆధ్వర్యంలో విద్యార్థులకు సైబర్ క్రైమ్ నేరాలపై అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా ఎస్ఐ మాట్లాడుతూ విద్యార్థులు మొబైల్ ఫోన్‌లను వినియోగించినప్పుడు జాగ్రత్తలు పాటించాలని, లేకుంటే నష్టపోతారన్నారు. కార్యక్రమంలో ఇన్‌చార్జి ప్రధానోపాధ్యాయురాలు సుజాత, ఏఎస్ఐ గంగారాం, ఉపాధ్యాయులు నాగేష్, శ్రీధర్, విజయ్, శ్రీనివాస్, పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

డిగ్రీ విద్యార్థులకు ఉపాధి అవకాశాలు

నవతెలంగాణ-కాగజ్‌నగర్

డిగ్రీ పూర్తి చేసిన విద్యార్థులకు ప్రైవేట్ రంగంలో మంచి అవకాశాలు ఉంటాయని టాస్క్ ప్రాజెక్టు మేనేజర్ బాలు ప్రవరాఖ్య అన్నారు. బుధవారం స్థానిక ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో డిగ్రీ ప్రథమ సంవత్సరం విద్యార్థులకు ప్రైవేట్ రంగంలో ఉపాధి అవకాశాలపై అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సమాచార నైపుణ్యాలను విద్యార్థులు డిగ్రీ నుండే పెంపొందించుకోవాలని సూచించారు. డిగ్రీతోనే సాఫ్ట్‌వేర్ ఉద్యోగాలు సాధించేందుకు టాస్క్ ద్వారా నైపుణ్య శిక్షణ ఇవ్వనున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో డిగ్రీ కళాశాల ప్రిన్సిపల్ డి లక్ష్మీనరసింహం, కళాశాల టాస్క్ కో ఆర్డినేటర్ టి దత్తాత్రేయ, అధ్యాపకులు జనార్దన్, దేవేందర్, టేమాజి, కృష్ణవేణి, శారద పాల్గొన్నారు.

అభివృద్ధి పనులకు నిధులు మంజూరు చేయాలి

నవతెలంగాణ-లక్ష్మణచాంద

మండలంలోని పొట్టపెల్లి(కె) గ్రామంలో పలు అభివృద్ధి పనులకు నిధులు మంజూరు చేయాలని సర్పంచ్ ఉల్వాజీ హైమావతిరాజు ఆధ్వర్యంలో బుధవారం మంత్రి ఇంద్రకరణ్ రెడ్డికి వినతిపత్రం అందజేశారు. గ్రామంలోని జనరల్ కమ్యూనిటీ హాల్‌కె సంబంధించి ప్రహరీ గోడ నిర్మాణనికి రూ.5 లక్షలు, శాలివాహన కుమ్మరి సంఘం ప్రహరీ గోడ నిర్మాణనికై రూ.5లక్షలు మంజూరు చేయాల్సిందిగా మంత్రికి విజ్ఞప్తి చేశామని అన్నారు. ఈ కార్యక్రమంలో డీసీసీబీ వైస్ చైర్మెన్ రఘునందన్‌రెడ్డి, కోఆప్షన్ సభ్యులు పోతుగంటి రమేష్ కుమార్, నాయకులు బుచ్చన్న, గంగాధర్, సాయన్న, వీడీసీ సభ్యులు భూమారెడ్డి, రవీందర్, భూమేష్, మోహన్, ఇన్నయ్య, రమణ పాల్గొన్నారు.

ఆలయ పునర్ నిర్మాణం కోసం విరాళం

నవతెలంగాణ- సారంగాపూర్

మండలంలోని జామ్ గ్రామంలోని శ్రీ పట్టాభి సీతా రామస్వామి ఆలయ పునర్ నిర్మాణం కోసం బుధవారం జామ్ గ్రామానికి చెందిన గడ్డం రామకృష్ణారెడ్డి, అల్లాడి వెంకట్‌తో కలిసి మైల్‌స్టోన్ డెవలపర్స్ అండ్ బిల్డర్స్ ప్రైవేట్ లిమిటెడ్ తరపున రూ. ఐదు లక్షల రూపాయల చెక్కును విరాళంగా అందజేశారు. ఆలయ నిర్వహకులు,గ్రామ అభివద్ధి కమిటీ సభ్యులు బింగి గంగాధర్,పాల నదిపిరెడ్డి,గంగయ్య, గంధం సురేష్,భుషన్‌లు పాల్గొన్నారు.

బీజేపీ ఆధ్వర్యంలో ముధోల్‌లో రాస్తారోకో

నవతెలంగాణ -ముధోల్

మండల కేంద్రమైన ముధోల్‌లోని బాసర-భైంసా రహదారిపై బుధవారం ముధోల్ బీజేపీ నాయకులు భోస్లే మోహన్ రావ్ పాటిల్ ఆధ్వర్యంలో రాస్తా రోకో చేపట్టారు.స్థానిక జియం పంక్షన్ హల్ నుండి ఈ బాసర-భైం సా రహదారి వద్ద చేపట్టిన రాస్తారోకోలో ఆయన మాట్లాడారు. ఖాళీ స్థలం ఉండి నిర్మాణం కొరకు ప్రభుత్వం నుండి రావల్సిన రూ.5 లక్షల రూపాయల సహాయం, స్థలం లేని పేదవారికి తక్షణమే డబుల్ బెడ్రూం మంజూరు చేయాలని డిమాండ్ చేశారు. స్థలం ఉన్న పేదలకు అందరికీ బిఆర్ఎస్ పార్టీ డబుల్ బెడ్రూంలు కట్టిస్తామని, పేదలకు తామే ఇల్లు కేటాయిస్తామని చెప్పి ఇచ్చిన హామీ విస్మరించారన్నారు. ప్రజలను మభ్యపెట్టి కాలక్షేపం చేస్తున్నారని అన్నారు. నామ మాత్రంగా కట్టించిన అరకొర డబుల్ బెడ్రూం ఇల్లు ఇప్పటికే శిథిలావస్థకు చేరాయని ఆరోపించారు. వచ్చే ఎన్నికల్లో తెలంగాణలో వచ్చేది బీజేపీ ప్రభుత్వమేనని ధీమా వ్యక్తం చేశారు. ఎన్నికల్లో బిఆర్ఎస్ పార్టీ ఇచ్చిన హామీ మేరకు అర్హులైన పేదలకు డబుల్ బెడ్రూం లు ఇవ్వాలని అన్నారు. లేదంటే ఉద్యమాన్ని ఉధృతం చేస్తామని హెచ్చరించారు. తహసీల్దార్ రావాలని పట్టుబట్టారు. దీంతో పోలీసులు వారిని పోలీస్ స్టేషన్ కు తరలించారు. సంబంధిత రెవెన్యూ అధికారులకు పోలీసులు ఫోన్‌లో మాట్లాడటంతో డిప్యూటి తహసీల్దార్ ఆసీఫ్, ఆర్ ఐ అభిమన్యులు పోలీస్ స్టేషన్ వద్దకు వచ్చారు.దీంతో బిజెపి నాయకులు సంబంధిత డిమాండ్ల తో కూడిన వినతి పత్రం అందజేశారు. ఈ కార్యక్రమంలో బిజెపి నాయకులు, కార్యకర్తలు, తదితరులు, పాల్గొన్నారు.

పలు అభివద్ధి కార్యక్రమాల్లో పాల్గొన్న ఎంపీ, ఎమ్మెల్యే

నవతెలంగాణ-నస్పూర్

మున్సిపాలిటీ పరిధిలోని వివిధ వార్డుల్లో చేపట్టిన పలు అభివృద్ధి కార్యక్రమాలకు బుధవారం పెద్దపెల్లి ఎంపీ వెంకటేష్, స్థానిక ఎమ్మెల్యే దివాకర్‌రావు హాజరయ్యారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ టీయూఎఫ్ ఐడీసీ నిధులతో పదవ వార్డులో రూ.80 లక్షల వ్యయంతో నస్పూర్ గేట్ నుంచి నస్పూర్ గ్రామం వరకు రోడ్డు వెడల్పు, 21 వార్డులో రూ.50 లక్షల వ్యయంతో కల్వర్టు, 18వ వార్డులో రూ.50 లక్షలతో కల్వర్టు, రూ.కోటితో ఏడవ వార్డులో మురికి కాలువ నిర్మాణం పనులు చేపడుతున్నట్లు పేర్కొన్నారు. రానున్న రోజుల్లో మున్సిపాలిటీని ఆదర్శ మున్సిపాలిటీగా తయారు చేస్తామని అన్నారు. మున్సిపాలిటీ అభివృద్ధికి ఎల్లవేళలా సహకరిస్తామని పేర్కొన్నారు. కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ ఈసంపెల్లి ప్రభాకర్, మున్సిపల్ కమిషనర్ తన్నీరు రమేష్, వైస్ చైర్మన్ తోట శ్రీనివాస్, పాల్గొన్నారు.

భీమదేవర జెండా పండుగను ప్రతి గ్రామంలో నిర్వహించాలి

నవతెలంగాణ-రెబ్బెన

జనవరి 8న జరిగే 21వ భీమదేవర జెండా పండుగను మండలంలోని ప్రతి గ్రామంలో ఆదివాసులు ఘనంగా నిర్వహించాలని మండలకేంద్రంలో ఏర్పాటుచేసిన సమావేశంలో కొలావార్ సేవా సంఘం కొమురంభీం జిల్లా ప్రధాన కార్యదర్శి ఎర్రటి సుధాకర్, ఉపాధ్యక్షుడు కొడుకు వెంకటేశ్ పిలుపునిచ్చారు. బుధవారం మండలకేంద్రంలోని కోదండ రామాలయంలో భీమదేవర జెండాలను ఆవిష్కరించారు. కార్యక్రమంలో మండలాధ్యక్షులు మైలారపు శ్రీనివాస్, బుర్స పోచమల్లు, టేకం టీమేష్, చింతపురి శంకర్, ఆనంద్‌రావు, అరికిల్ల శంకర్, ఎరుగటి కృష్ణ, ఎరగటి రామన్న, విలాస్, గోపాల్ పాల్గొన్నారు.

జాతీయ స్థాయి క్రీడల్లో రాణించాలి

నవతెలంగాణ-కాసిపేట

యువత జాతీయ స్థాయి క్రీడల్లో రాణించాలని దేవాపూర్ ఎస్సై విజయేందర్ పేర్కొన్నారు. బుధవారం మండలంలోని దేవాపూర్ పోలీస్‌స్టేషన్‌లో పెద్దాపూర్ గ్రామానికి చెందిన యువకులకు పోలీస్‌లు మీ కోసం కార్యక్రమంలో భాగంగా వాలీబాల్ కిట్స్, క్రీడా దుస్తులను పంపిణీ చేశారు. ఈ సంర్భంగా ఎస్సై మాట్లాడుతూ యువత లక్ష్యాలను సాధించేందుకు వారికి పోలీస్ తమ వంతు సహకారం అందిస్తామన్నారు.

ఉద్యోగుల సేవలు అభినందనీయం

నవతెలంగాణ-నస్పూర్

సివిల్ విభాగాల అధికారులు, ఉద్యోగుల సేవలు అభినందనీయమని శ్రీరాంపూర్ ఏరియా జనరల్ మేనేజర్ బి.సంజీవరెడ్డి కొనియాడారు.స్వచ్ఛత పక్వాడాలో సింగరేణి వ్యాప్తంగా మొదటి బహుమతి పొందిన సందర్భంగా బుధవారం నస్పూర్ కాలనీలోని సివిల్ కార్యాలయంలో అభినందన సభ నిర్వహించారు. ఈ అభినందన సభకు జీఎం అతిథిగా పాల్గొని మాట్లాడారు. సింగరేణి వ్యాప్తంగా స్వచ్ఛత పక్వాడాలో మొదటి బహుమతి రావడం చాలా సంతోషకరమైన విషయమని దీనికి కృషి చేసిన సివిల్ విభాగ అధికారులు, ఉద్యోగులు, సివిల్ ఉద్యోగులందరిని ఈ సందర్భంగా అభినందించారు. అలాగే సివిల్ విభాగం వారు శ్రీరాంపూర్ ఏరియాలోని కాలనీలలో, గనులు, విభాగాల పరిసరాలను పరిశుభ్రంగా ఉంచడం చాలా సంతోషకరమైన విషయమని తెలిపారు.ఈ అభినందన సభలో శ్రీరాంపూర్ ఏరియా సివిల్ కాంట్రాక్టు అసోసియేషన్ వారు అన్నదాన కార్యక్రమాన్ని ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమంలో తెలంగాణ బొగ్గు గని కార్మిక సంఘం ఉపాధ్యక్షులు కేతిరెడ్డి సురేందర్ రెడ్డి, డీజీఎం సివిల్ జి శివ రావు, డీజీఎం పర్సనల్ పి గోవిందరాజు, డీజీఎం సివిల్ క్వాలిటీ నాగేశ్వరరావు,డీవై సిఎంఓ డాక్టర్ పి రమేష్ బాబు, ఇతర సివిల్ విభాగ అధికారులు సివిల్ ఉద్యోగులు తదితరులు పాల్గొన్నారు.

బోధన అభ్యాస పరికరాల ప్రదర్శన

నవతెలంగాణ-చింతలమానపల్లి

మండల కేంద్రంలోని జిల్లా పరిషత్ సెకండరీ పాఠశాలలో బుధవారం బోధనోపకారణాల మేళాను నిర్వహించారు. ఎఫ్.ఎల్.ఎన్-టి.ఎల్.ఎం కార్యక్రమంలో ఎంఈఓ డి సోమయ్య పాల్గొన్నారు. ఎంఈఓ మాట్లాడుతూ విద్యార్థులకు సులువుగా అర్థం అయ్యేలా బోధన పరికరాలతో విద్య బోధన చేయించాలన్నారు. అనంతరం ఆయా సబ్జెక్టులలో ప్రతిభ చాటిన విద్యార్థులు, ఉపాధ్యాయులకు ప్రశంస పత్రాలు అందజేశారు.

జర్నలిస్టుల సేవలు మరువలేనివి

నవతెలంగాణ-లక్షెట్టిపేట్

సమాజంలో జర్నలిస్టుల సేవలు మరువలేనివని మంచిర్యాల ఎమ్మెల్యే దివాకర్ రావు అన్నారు. బుధవారం పట్టణంలోని ఐబీ ఏరియాలో నవ తెలంగాణ నూతన క్యాలెండర్‌ను స్థానిక నాయకులతో కలిసి ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ సామాజిక బాధ్యతలో భాగంగా జర్నలిస్ట్ లు ఎన్నో కష్టాలను ఎదుర్కొంటూ ప్రజలకు ఎప్పటికప్పుడు సమాచారం అందించడంలో కీలకంగాపని చేస్తారని కొనియాడారు. రాబోయే రోజుల్లో జర్నలిస్టులకు తగిన ఆదరణ, ప్రభుత్వం తరపున సంక్షేమ పథకాలు అందుతాయని ఆశాభావం వ్యక్తం చేశారు. అనంతరం 12,13 వార్డులలో నెలకొన్న సమస్యలను తెలుసుకుని, 12 వ వార్డులో రూ.6 లక్షల ఎస్‌డీఎఫ్ నిధులతో నిర్మించిన సీసీ రోడ్డును ఎంపీ వెంకటేష్‌తో కలిసి ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో డీసీఎంఎస్ చైర్మన్ తిప్పని లింగయ్య, మున్సిపల్ చైర్మన్ కాంతయ్య, వైస్ చైర్మన్ శ్రీనివాస్ గౌడ్, బీఆర్ఎస్ పట్టణాధ్యక్షుడు పాదం శ్రీనివాస్, మండలధ్యక్షుడు చుంచు చిన్నయ్య, కౌన్సిలర్స్ మెట్టు కళ్యాణి రాజు, నాయకులు గోళ్ళ కాంతయ్య, కట్ల చంద్రయ్య పాల్గొన్నారు.

ఉప ఎన్నిక వస్తేనే అభివృద్ధి

నవతెలంగాణ-ఆదిలాబాద్ టౌన్

రాష్ట్రంలో ఉప ఎన్నికలు వస్తేనే అభివృద్ధి జరుగుతుందన్న భావన ప్రజల్లో ఉందని, 2014 నుంచి ఇప్పటి వరకు ప్రజలకు ఇచ్చిన ఏ ఒక్క హామీ కూడా రాష్ట్ర ప్రభుత్వం నెరవేర్చాలేదని బీజేపీ జిల్లా అధ్యక్షుడు పాయల శంకర్ అన్నారు. బుధవారం పార్టీ కార్యాలయంలో పోలింగ్ బూత్ అధ్యక్షులు, ముఖ్య కార్యకర్తలతో సమావేశం నిర్వహించారు. దీనికి ముఖ్య అథితిగా అసెంబ్లీ ప్రభారి బద్దం లింగారెడ్డి హాజరయ్యారు. ఈ సందర్భంగా ఈనెల 7వ తేదీన జేపీ నడ్డ వర్చువల్ ద్వారా కార్యకర్తలతో నేరుగా మాట్లాడుతారని, కార్యకర్తలు క్షేత్రస్థాయిలో ఈ విషయాన్ని తెలియజేయాలని సూచించారు. ఈ సందర్భంగా బీజేపీ జిల్లా అధ్యక్షుడు పాయల శంకర్ మాట్లాడుతూ తెలంగాణలో ప్రభుత్వం రెండవ సారి అధికారంలోకి వచ్చిన గతంలో ఇచ్చిన హామీలను పూర్తి చేయడం లేదన్నారు. రైతులకు ఏకాలంలో రుణ మాఫీ చేస్తామని తొమ్మిదేళ్ల పూర్తి కావస్తున్న ఇంకా ఊసెత్తడం లేదన్నారు. నిరుద్యోగులకు ఉద్యోగాలు ఇస్తామని ప్రకటించి విస్మరించారన్నారు. తెలంగాణలో బీజేపీ అధికారం చేపట్టడమే లక్ష్యంగా జాతీయ నాయకత్వం కృషి చేస్తుందన్నారు. స్థానిక ఎస్టీయూ భవన్‌లో జరిగే వర్చువల్ సమావేశానికి కార్యకర్తలు పెద్ద ఎత్తున హాజరు కావాలని కోరారు. కార్యక్రమంలో అధినాథ్, వేణుగోపాల్, నగేష్, మయూర్ చంద్ర, లాలామున్న, ప్రవీణ్‌రెడ్డి, అస్తక్ సుభాష్, జోగు రవి పాల్గొన్నారు.

మార్కెట్ చైర్‌పర్సన్‌కు సన్మానం

బేల : జైనథ్, బేల మార్కెట్ చైర్‌పర్సన్‌గా నియమితులైన గోడం వర్ష సునీల్‌ను బుధవారం మండల పర్ధాన్ పురోహిత్ సంఘం ఆధ్వర్యంలో సన్మానించారు.ఈ కార్యక్రమంలో నైతం సీతారాం, రమేష్, రితేష్, మనోహర్, కిషోర్, సచిన్ తదితరులు పాల్గొన్నారు.